



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

ఆదివారం 17, ఆగస్టు, 2025




కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- నాలుగు దశాబ్దాల ఏజెన్సీ కమ్యూనిస్టు ఉద్యమాన్ని తడిమి చూస్తే పీడిత ప్రజల మనిషి ఉద్యమాల వేగుచుక్క బొల్లోజు అయోధ్య గుర్తుకొస్తారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబిర్ పాషా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అసమాన పోరాట యోధునిగా, ప్రజా సమస్యల పరిష్కారంలో మడమతిప్పని నాయకునిగా పేరున్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ అయోధ్య నిష్క్రమణ పేద, బాధిత ప్రజలకు తీరని లోటు ఆయన జననం సామాన్యమే అయినా బాధిత ప్రజలపక్షంవహించిన ధిక్కారస్వరం మూగబోయిందన్నారు. ఆయన చేసిన పోరాటం, గమనం గమ్యం ఎర్ర జెండా గుండెల్లో ఒదిగిపోయిన తీరు నిజంగా సువర్ణ అక్షరాలతో లిఖించే అధ్యాయమే.

# ఉద్యమాల వేగుచుక్క అయోధ్య

- బాధితప్రజల ధిక్కారస్వరం మూగబోయింది
- ఎర్ర జెండా గుండెల్లో ఒదిగిన దిశాలి
- అయన నిష్క్రమణ పేద వర్గాలకు లోటు
- అయోధ్య ప్రస్థానంపై సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబిర్ పాషా ప్రత్యేక కథనం

వివరాలు 2లో..




# నిధులు లేక.. పల్లెల్లో పారిశుధ్యం పడక..!!

అశ్వారావుపేట, సూర్య రూరల్ (మేజర్ న్యూస్ )- గ్రామాల్లో సర్పంచులు లేకపోవటంతో పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. ఒక్కో అధికారికి రెండు, మూడు గ్రామాల బాధ్యతలు ఉండడంతో పర్యవేక్షణ ఇబ్బంది కరంగా మారింది. గ్రామాల్లో సమస్యలున్నా చెప్పుదామంటే అధికారులు అందుబాటులో ఉండడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

2లో

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు..



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్ )- పట్టణపరిధిలో కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలు తమ ఇంటి లోగిలలో శ్రీకృష్ణ పాదముద్రలు తమ ఇంటిలోకి వచ్చేలా రంగవల్లులను తీర్చిదిద్ది శ్రీకృష్ణ భగవానునికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ క్రమంలోనే చిన్నారులు శ్రీకృష్ణుడి, గోపికల వేషధారణతో అలరించారు.




# వామ్మో!.. మళ్ళీ వరద (లా)

- భయందోళనలో ఖమ్మం ప్రజలు
- 14అడుగులు దాటిన మున్నేరు
- మంత్రి తుమ్మల ఆదేశాలతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం



ఖమ్మం, ఆగస్టు 16(సూర్య బ్యూరో ) : మున్నేరుకు మళ్ళీ వరదలు వస్తాయని తెలియగానే ఖమ్మం నగర ప్రజలకు భయం పట్టుకుంది.గత జ్ఞాపకాలు ఇంకా వారిని వీడలేదు. గత ఏడాది వరద ముంపు... పడ్డ కష్టాలు... నష్టాలు... ఇంకా కళ్ళ ముందే కదలాడుతున్నాయి. తాజాగా మంత్రి తుమ్మల వరద హెచ్చరికలు చేయడం తో నగర ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. గత ఏడాది అర్ధ రాత్రి ఒక్కసారిగా వరద 32అడుగులకు చేరుకోవడంతో వరద నగరంలోని 12డివిజన్లలోని కాలనీల ప్రజల ఇళ్లను చుట్టుముట్టిన సంగతి తెలిసిందే.

2లో






# ఉద్యమాల వేగుచుక్క అయోధ్య

మొదటి పేజీ తరువాయి

సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని తుంగతుర్తి మండలంలో గల గానబండ్ల స్వగ్రామం అయినది. అయోధ్య ఏ ప్రాంతంలో జన్మించారో అదే ప్రాంతంలో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదములో తుది శ్వాస విడిచారని ఆవేదన వ్యక్తం చేసారు. నూనూగు మీసాలప్రాయంలో మణుగూరు ఏజెన్సీ ప్రాంతానికి వచ్చిన అయోధ్య నాలుగు దశాబ్దాలపాటు పాటు సాగించిన రాజకీయ ప్రస్థానం ఈ ప్రాంతంలో ఓ మైలురాయిగా నిలిచిందన్నారు. తొలినాల్ల నుండి కమ్యూనిస్టు భావాజాలంగల కుటుంబం కావడంతో అయోధ్య సహజంగానే ఎర్రజెండా సిద్ధాంతాలను పునికి పుచ్చుకున్నారని, ప్రస్తుత పినపాక ఏజెన్సీ ప్రాంతంలో అప్పటి నాయకులైన దాట్ల వెంకటేశ్వర బాబు, మైసా కొండయ్య, పాకాలపాటి వెంకటేశ్వరరావు (పెద్దబ్బాయి)తో కలిసి బలమైన ప్రజాఉద్యమాలు నిర్మించారని గుర్తు చేసారు. పేదల పక్షపాతిగా, ముక్కుసూటి మనిషిగా పేరున్న ఆయన నిజం వైపు నిలబడి కొట్లాడేవారని, ఆ సమస్య పరిష్కారం కోసం ఎందాకైనా పోరాడేవారన్నారు. రెండు దశాబ్దాలుగా మణుగూరు ప్రాంతంలో ప్రధానంగా పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీకి అన్నీ తానై నిలిచారని, నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడే ఆయన కడదాకా కమ్యూనిస్టు పార్టీలోనే కొనసాగారన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో పార్టీ నిర్మాణం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తుపాకీ తూటాలకి గుండెను ఎదురొడ్డి ఎర్రజెండా దమ్మును చాటారన్నారు. పీపుల్స్ వార్ (నక్సలైట్లు మావోయిస్టులు) ఉద్యమం బలంగా ఉన్న ఈ ప్రాంతంలో ఆనాటి పీపుల్స్ వారి నాయకులు కొండన్న, మంగన్న దళం అయోధ్యని అడవుల్లోకి ఎత్తుకెళ్లి నువ్వు కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం చేపట్టడం పీపుల్స్ వార్ ఉనికికి ప్రమాదంగా మారుతోందని, తక్షణమే ఆపాలంటూ పాయింట్ బ్లాక్ రేంజిలో తుపాకి ఎక్కి పెట్టినా అదరని బెదరని అయోధ్య ఎర్ర జెండా గుండెల్లో ఒదిగి పోతా....దమ్ముంటే కాల్చండంటూ ఎదురొడ్డి నిలిచిన దమ్మున్న కమ్యూనిస్టు నేత అయోధ్య అని తెలిపారు. నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో జనమే తప్ప వ్యక్తిగత జీవితం లేని ఆయన తుది శ్వాస వరకు సామాన్య జీవితాన్ని, ఎన్నో ప్రజా ఉద్యమాలు భూ పోరాటాలు చేసి ప్రజల కోసం జైలు జీవితాన్ని గడిపారన్నారు. పినపాక నియోజకవర్గంలో జమీందారులు, పెత్తందారులు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి దున్నేవాడికే భూమి దక్కాలనే నినాదంతో వేలాది ఎకరాల భూములను పేదలకు పంచారన్నారు. ఒకానొక దశలో ఓ జమీందారు అయోధ్యకు 250 ఎకరాల భూమిని రాసిస్తే దానిని కూడా తృణప్రాయంగా లెక్క కట్టి పేదలకు పంచిపెట్టిన నిజమైన కమ్యూనిస్టు అని అన్నారు. అసమానతలు లేని సమాజం, దోపిడీ లేని రాజ్యం, సంపద అందరికీ సమానంగా ఉండాలనే సిద్ధాంతాలతో ముందుకు సాగిన అయోధ్య బడుగు బలహీన వర్గాలకు అన్నగా, పేదలకు అన్నం ముద్దగా నిలిచారన్నారు. ఏదైనా పని కోసం తనని నమ్మి వచ్చిన ప్రజలకు కుల, మత, రాజకీయాలకు అతీతంగా వారి సమస్య పరిష్కారం కోసం కృషి చేసేవారు. కార్మికులు, కర్షకుల పక్షాన నిలబడి కమ్యూనిస్టు పార్టీ ప్రజా సంఘాల నిర్మాణంలో కీలక భూమిక పోషించారని పేర్కొన్నారు. హమాలీల సంఘం, గుమస్తాల సంఘం, బొగ్గు ముఠా సంఘం, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ లను ముందుండి నడిపించారని, బూర్గంపాడు నియోజకవర్గ పరిధిలో కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. దేశ రాష్ట్ర రాజకీయ అవసరాల నిమిత్తం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)అధిష్టానం తీసుకునే నిర్ణయాలకు కట్టుబడి పనిచేశారు. సిపిఐ పొత్తుతో పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యేల గెలుపులో ప్రధాన భూమికి పోషించారన్నారు. అయోధ్య తలుచుకుంటే గెలుపు ఓటములు ఇట్టే తేలిపోతాయని ఈ ప్రాంత ప్రజల్లో ఉన్న బలమైన నమ్మకమన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమ పోరాటంలో చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి సాధ్యమని గట్టిగా నమ్మి కీలక పాత్ర పోషించిన అయోధ్య ప్రస్తుత సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుతో కలిసి 400 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టి ప్రజలను ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకై చైతన్యపరిచారన్నారు. పినపాక నియోజకవర్గం లో బి టి పి ఎస్ నిర్మాణంలో కీలకంగా వ్యవహరించారని, నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న వారికి హేతుబద్ధమైన ప్యాకేజీ ఇప్పించడంతో పాటు ఆ పరిశ్రమలో ఉద్యోగాల కల్పనకు ఆయన చేసిన కృషి చిరకాలం నిలిచిపోతుందన్నారు. ఉద్యమాల స్ఫూర్తికి ప్రతిరూపంగా, అసమాన త్యాగాలకు నిలువెత్తు నిదర్శనంగా ఉన్న అయోధ్య ఎర్ర జెండా గుండెల్లో వినం రంగా ఒదిగిపోవడం ఇటు కమ్యూనిస్టు పార్టీతో పాటు పేదలకు తీరని నష్టాన్ని, శోకాన్ని మిగిల్చిందన్నారు. జీవ పరిణామ క్రమంలో మనిషి మరణం తథ్యమే అయినా ఆయన చేసిన అసమాన త్యాగాలు పోరాటాలు చిరస్మరణీయంగా మిగిలే ఉంటాయన్నారు. ఎర్ర జెండా కింద పడకుండా ఎదురొడ్డి నిలిచిన ఆయన నింగికి ఎగసిన ఎర్ర తార అయ్యారు. ఆ పోరాట యోధుడు అయోధ్య నిష్క్రమణ వేళ జోహార్లు అర్పించుకుంటూ ఆయన ఆశయాల సాధనకు ముందుకు సాగుదామన్నారు.





# వరద ఉధృతిపై జిల్లా ఉన్నతాధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం

**ఖమ్మం సూర్య బ్యూరో :** మున్నేటికి ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పొంచి ఉందని ఈ క్రమంలోప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 14.75 అడుగుల మేర ప్రవహిస్తున్న నేపథ్యంలోఅధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలన్నారు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని ముందుగా ముంపుకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని పునరావాస కేంద్రాల వద్ద అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అన్నారు. మున్నేరు పరివాహక ప్రాంతంలో ఉన్న 12 డివిజన్ల లో ప్రజలకు అవసరమైన అత్యవసర తక్షణ సహాయం అందించాలని జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించినారు.

# వామ్మో!.. మళ్ళీ వరదలా..





మొదటి పేజీ తరువాయి

కళ్ళ ముందే బియ్యం వడ్లు, దుస్తులు, ఇతరవన్నీ వరద పాలైంది. బొక్కలగడ్డ, కాల్వఒడ్డు, వెంకటేశ్వర నగర్, ప్రకాష్ నగర్, సాయినగర్ కాలనీ రాజీవ్ గృహ కల్ప, సారధినగర్, గణేష్ నగర్ దానవాయిగూడెం, కరుణగిరి మోతి నగర్ రామన్నపేట తదితర కాలనీలను వరదలు ముంచేతాయి.సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన దృశ్యాలు ఇంకా కళ్ళ ముందే కనిపిస్తున్నాయని పట్టణ ప్రజలు భయ%శీ%దోళన వ్యక్తం చేస్తున్నారు. మళ్ళీ ఇప్పుడు యే ఉపద్రువం ముంచుకోస్తుందోనని ఆందోళన చెందు తున్నారు. గత అనుభవాలను పరిగణలోకి తీసుకొని, ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా ప్రజలను ఆదుకోవాలని అధికారులను వేడుకుంటున్నారు. పై నుంచి వస్తున్న వరద వల్ల ఖమ్మం వద్ద మున్నేరు 14అడుగులు దాటి ప్రవహిస్తుం డడంతో ప్రజల్లో భయాందోళనల అలజడి మొదలైంది. ఇప్పటికిప్పుడు పెద్దగా ప్రమాదం లేకపోయినప్పటికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముందస్తు పొంచివున్న వరద ప్రమాదాన్ని కష్ట, నష్టాల ను నివారించడానికి ముందస్తు చర్యల్లో భాగంగా అధికారులను, ప్రజలనుఅప్రమత్తం చేయడం అభినందనీయం. అయితే యుద్ధ ప్రాతిపదికన గత అనుభవాల దృష్ట్యా ముందస్తు చర్యలు తీసుకోవాలి. వరదలు ఎదుర్కొనేందుకు ప్రజల్ని మానసికంగా సిద్ధం చేయాలి. పునరావాస కేంద్రాలు సిద్ధం చేయాలి. బాధిత ప్రజల తరలింపునకు ఏర్పాట్లు చేయా ల్సి ఉంటుంది. అధికారులు స్థానికంగా ఉండేలా అప్రమత్తం చేయాలి. ఆదివారం కల్లా మున్నేరు 20అడుగులకు చేరుకునే ప్రమాదం ఉందని అంటున్నారు. ప్రజలు కూడా సర్వం సిద్ధంగా ఉండాలి. పోయిన సారి దాదాపు 25 కాలనీలు వరద ముంపునకు గురైన సంగతి తెలిసిందే అయితే ఈ సారి ఆ పరిస్థితి ఉండకపోవచ్చని అంటున్నారు. ఏది ఏమైనా అధికార యంత్రాంగం సర్వం సిద్ధంగా ఉండాల్సిందే...

# నిధులు లేక.. పల్లెల్లో పారిశుధ్యం పడక..!!

మొదటి పేజీ తరువాయి

ప్రత్యేకాధికారుల పాలనలో పారిశుధ్యం అధ్వానంగా తయారైంది. గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసినప్పటి నుంచి గ్రామాలను పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు. గ్రామాల్లో ఎక్కడ చూసిన చెత్తాచెదారం పేరుకుపోయింది. పంచాయతీల్లో నిధులు లేకపోవడంతో ప్రత్యేకాధికారులు నామమాత్రంగా పని చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో గ్రామాల్లోని పరిస్థితి అధ్వానంగా తయారైంది. ఇటీవల కురిసిన వర్షానికి డ్రైనేజీల్లో చెత్త పేరుకుపోయి గడ్డి ఏపుగా పెరిగి దోమల ఉధృతి చెంది గ్రామీణ ప్రాంత ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. ఇటీవల అశ్వారావుపేట మండల పరిధిలోని దిగువ ఏజెన్సీ గ్రామాల్లో పలువురికి డెంగ్యూ లక్షణాలు కనిపించడం కారణంగా ఏజెన్సీలో కొంత కలవరం ప్రారంభమైంది. గ్రామాల్లో దోమల ఉధృతిని తగ్గించేందుకు దోమల మందు పిచికారి చేసే ఆలోచన అధికారులకు రాకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది.

### నిధులు లేక ఇబ్బందులు

మండలంలో 27 గ్రామ పంచాయతీలుండగా గ్రామ పంచాయతీలకు నెలనెల రావాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు జమ కాకపోవడంతో జీపీల నిర్వహణ పంచాయతీ కార్యదర్శులకు భారంగా మారింది. సిబ్బంది జీతాలు రెండు మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయి. అన్ని గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు ఉన్నప్పటికీ వారితో పని చేయించేవారు లేరు. సర్పంచులు లేక, ప్రత్యేకాధికారులు పట్టించు కోకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో కార్యదర్శికి రెండు, మూడు గ్రామాల బాధ్యతలు అప్పగించడంతో వారు ఏ గ్రామంలో ఉంటున్నారో తెలియని పరిస్థితి ఉంది.

### పంచాయతీ కార్యదర్శులపైనే భారం

27 గ్రామ పంచాయతీలు ఉండగా కార్యదర్శులే గ్రామాల్లో అత్యవసర సేవలకు ఖర్చు పెడుతున్నారు. పంచాయతీలకు నెలనెల వచ్చే కేంద్రం నిధులు కూడా నిలిచిపోవడంతో ఇబ్బందివడుతున్నావుని కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండల ప్రత్యేక అధికారితో పాటు, గ్రామాల ప్రత్యేకాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో సమస్యలు ఉన్నాయని, ఎవరికి చెప్పాలో తెలియడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అధ్వానంగా డంపింగ్ యార్డులు

రోజు వారీగా చెత్తను తొలగించక పోవడంతో రోడ్లపైనే చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. కొన్ని గ్రామాల్లో డంపింగ్ యార్డుల పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. కొన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు అందడం లేదు. వీధి దీపాలు ఎప్పుడు వెలుగుతున్నాయో, ఎప్పుడు ఆరిపోతున్నాయో తెలియని పరిస్థితి నెలకొంది. సర్పంచులు ఉంటే తాము వారికి సమస్యలు తెలిపిన వెంటనే పరిష్కరించేవారని, ఇప్పుడు అధికారులు ఎప్పుడు ఎక్కడ ఉంటారో తెలియని పరిస్థితి ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

## గోపిక,కృష్ణుడి వేషధారణల్లో ఆకట్టుకున్న చిన్నారులు

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం మండలంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా బాలబాలికలు చిన్ని కృష్ణుడు, గోపిక వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు. పిల్లనగ్రోవితో చిన్నారులు ఆటా పాటలు అందరినీ అలరించాయి.





# సీఎంఆర్ఎఫ్‌తో పేదల జీవితాల్లో వెలుగు : ఎమ్మెల్యే జారే

### లబ్ధిదారులకు చెక్కుల అందజేత





**చంద్రుగొండ సూర్య(మేజర్ న్యూస్)** - సీఎంఆర్ చెక్కులతో పేదల జీవితాలలో వెలుగు నింపుతున్నామని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలిపారు. మండలంలోని చండుగొండ రైతువేదికలో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడి ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న శర్ధ తో ప్రతి ఒకరికి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేస్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎవరైనా అనారోగ్యంతో ఉంటే సంబంధించిన ఊర్లో ఉన్న మండల నాయకులు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త వారి ఆస్పటల్ లో చికిత్స తీసుకున్నా బిల్లులతో తన వద్దకు వస్తే వెంటనే నేను వాటిని సచివాలయానికి స్వయంగా తీసుకువెళ్లి దగ్గరుండి వాటిని అక్కడ చెక్కులు ఇప్పించే ఇచ్చే బాధ్యత తమదేనన్నారు. ఎంతో కొంత ఆర్థిక సాయం చేయాలని ఆలోచనతో ఈ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అండగా ఉందని తెలిపారు. మొత్తం 30 మంది లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల రూపంలో రూ 8,89,500 లను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ మండల అధికారులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వివిధ అనుబంధ సంఘాలు, యూత్ కాంగ్రెస్, మహిళాకాంగ్రెస్, సేవా దళ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందుపాడు చెరువును సందర్శించిన ఎమ్మెల్యే





### బుగ్గవాగు ప్రభావిత ప్రాంతాలలో కాలువ త్రవ్వకం పనులుముమ్మరం చేయాలి

### అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కోరం

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) :** అల్పపీడన ప్రభావంతో గతరెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వలన వాగువంకలు పొర్లడంతో ఇల్లందు మున్సిపాలిటి పరిధిలో గల 1,2,3,5, 20 వార్డులలో వర్షప్రభావిత ప్రాంతాలను ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం సందర్శించారు. ఈ నేపథ్యంలో వరద ఉధృతికి గురైన ప్రాంతాలలో తక్షణమే మరమ్మత్తుల పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను చరవాణి ద్వారా ఆదేశించారు. 20వ వార్డు ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన సరస్వతిదేవి విగ్రహాన్ని ఎమ్మెల్యే కోరం ఆవిష్కరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ముత్తడి పొర్లుతున్న ఇల్లందుపాడు చెరువును ఎమ్మెల్యే సందర్శించి ఈ వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎటువంటి ఇబ్బందులున్నా తక్షణమే సంబంధిత అధికారులను సంప్రదించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, మండల మాజీ వైస్ ఎంపిపి మండల రాము, టౌన్ అధ్యక్షులు దొడ్డా డానియల్, కార్యదర్శి జాఫర్, నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీను, సదానందం, సైద్మియా, ఎర్రంగి వెంకన్న, రమేష్, ఈసం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు సింగరేణి సంస్థ మట్టిని ఇవ్వాలి

### డైరెక్టర్ పా ను కోరిన ఎమ్మెల్యే కోరం



**ఇల్లందుఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్) -** సింగరేణి కాలరీస్ డైరెక్టర్ గౌతమ్ పోట్రు ను ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య శనివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోయగూడెం, ఇల్లందు పరిసర ప్రాంతాలలో నిర్మించే ఇందిరమ్మ ఇళ్ళకు సింగరేణి మట్టినీ వాడుకునేందుకు వెసులుబాటు కల్పించాలని కోరారు. అదేవిధంగా పూసపల్లి,జెకే నూతన ఓసి పనులు త్వరితగతి మొదలపెట్టెందుకు చర్యలు తీసుకొవాలని, సింగరేణి భూములలో నివాసం ఉంటున్న పేదలకు వారు ఉంటున్న స్థలంలో ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, నాయకులు మడుగు సాంబ మూర్తి, మార్కెట్ కమిటి డైరెక్టర్ బొల్లి రాజు, హరిహర క్షేత్రం చైర్మెన్ గందె సదానందం తదితరులు పాల్గొన్నారు.

# కిన్నెరసాని గేట్లు 2 ఎత్తివేత





### 10 వేల క్యూసెక్కుల నీరు విడుదల

**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్‌న్యూస్) -** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి పాల్వంచ మండల పరిధిలోని కిన్నెరసాని రిజర్వాయర్లోకి భారీగా వరద నీరు చేరుతుంది,ఈ కారణంగా 407 అడుగుల సామర్థ్యం కలిగిన రిజర్వాయర్ నీటిమట్టం శనివారం 404'4 అడుగులకు చేరుకుంది, దీంతో కేడీపీఎస్ డ్యామ్ సైట్ అధికారులు రిజర్వాయర్కు ఉన్న 12 క్లస్ట్ గేట్లలో రెండు గేట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తి పదివేల క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి విడుదల చేశారు, ఇన్ ఫ్లో 14 వేల క్యూసెక్కుల నీరు రిజర్వాయర్లకి చేరుతుందని డ్యాం సైట్ అధికారులు తెలిపారు, గేట్లు ఎత్తే ముందు కిన్నెరసాని పరివాహక ప్రాంతాల ప్రజలను కేటీపీఎస్ అధికారులు సైరన్ ద్వారా అప్రమత్తం చేశారు, రిజర్వాయర్ గేట్లు ఎత్తే కార్యక్రమాన్ని డ్యామ్ సైట్ ఏడిఈ రామకృష్ణ, సురేష్ లు పర్యవేక్షించారు.

# తుమ్మల చేతుల మీదుగా బాక్సింగ్ క్రీడాకారుని మానసకు ప్రశంస పత్రం



**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్) -** కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా బాక్సింగ్ క్రీడలో విశేష ప్రతిభ కనబరిచిన మాటపర్తి మానస రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పటేల్, జిల్లా పోలీస్ అధికారి రోహిత్ రాజ్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడంలో, ప్రోత్సహించడంలో ఇలాంటి గౌరవాలు క్రీడాకారులకు మరింత ఉత్తేజాన్ని కలిగిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా కార్యాలయం అధికారి పరందమా రెడ్డి, జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి మట్టపర్తి రమేష్, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహీధర్, ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ వాసిరెడ్డి నరేష్, తిరుమల రావు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 21 తేదీన మండలానికి సీఎం రేవంత్

### బహిరంగ సభ, హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జారే

### సీఎం పర్యటన నేపథ్యంలో ఎమ్మెల్యే,ఎస్పీ, కలెక్టర్ అధికారులతో సమీక్ష



**చంద్రుగొండ సూర్య(మేజర్ న్యూస్)-** ఈనెల 21వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చంద్రుగొండ మండలంలో పర్యటిచున్నట్లు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలిపారు. శనివారం ఆయన బెండాలపాడు గ్రామంలో జిల్లా ఎస్పీ జిల్లా కలెక్టర్ తో కలిసి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెండలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ పాల్గొనబోతున్నారన్నారు. సీఎం పర్యటనను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని తెలిపారు. సీఎం పర్యటన సందర్భంగా సభా స్థలం హెలిప్యాడ్ ప్రదేశం అలాగే భద్రతా ఏర్పాట్లు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోలీస్ శాఖ ఉన్నతాధికారులు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులతో కలిసి అన్ని ఏర్పాట్లను సమీక్షించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీఎం కార్యక్రమంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్, డి.ఎస్.పి అబ్దుల్ రహమాన్, సీఐ, ఎస్ఐ శివరామకృష్ణ, అన్ని శాఖల అధికారులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ వేతనాలు ఇవ్వాలి -జేఏసి డిమాండ్



**ఇల్లందు ఆర్‌సి,సూర్య (మేజర్ న్యూస్) -** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీవో నెంబర్ 22 అమలు చేస్తూ హైపవర్ వేతనాలు కల్పించాలని, పిఎఫ్ ని సక్రమంగా లెక్క కట్టాలని, హాస్పటల్ సౌకర్యాలు కల్పించాలని, ఖాళీ క్వార్టర్స్ ను కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 22న ప్రజాభవన్ కు పిలుపునిచ్చామని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక జెకె సివిల్ లైన్‌లో సిఐటియు టియుసిఐ, ఐఎఫ్ టియు నేతలు అబ్దుల్ నబి యాకుబ్ షావలి, రామ్ సింగ్‌లు మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకుంటూ కనీస వేతనం అమలు చేయడం లేదని, ఈ సమస్య పరిష్కారానికి సింగరేణి వ్యాప్తంగా సమ్మె చేసినప్పటికీ అనేక ఆందోళనలు చేసినప్పటికీ సింగరేణి యాజమాన్యం మొండివైఖరి వ్యవహరిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తమ గూడును వెలిపించుకోవడానికి ప్రజాభవానికి ఈ నెల 22వ తారీకున తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లెల వెంకటేశ్వర్లు, తాళ్లూరి కృష్ణ, కే రఘు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## గ్రామాలలో వైభవంగా కృష్ణాష్టమి ఘనంగా వేడుకలు

**అశ్వారావుపేట రూరల్, సూర్య (మేజర్ న్యూస్)**- మండలం పరిధిలోని వినాయకపురం, ఆసుపాక, నారాయణపురం, గుమ్మడవల్లి, అచ్యుతాపురం, తిరుమలకుంటతో పాటు అనేక గ్రామాలలో శ్రీకృష్ణుడి ఉత్సవాలు వైభవంగా కొనసాగాయి. శనివారం ఆసుపాక ఆలయం ప్రాంగణంలో హోమం నిర్వహించారు. ఉత్సవాల్లో మండలంలోని వివిధ తండాలకు చెందిన గిరిజనులు, బీఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్, బీజేపీ నాయుకులు, స్వామివారి భక్తులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నారాయణపురం గ్రామంలో శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విద్యావేత్త, నిత్యం ప్రజా సేవకుడు అందరూ వాడిగా పేరు పొందిన మడకం ఆంధ్రయ్య పాల్గొని ఉత్సవాలను వీక్షించారు, ఆంధ్రయ్యతో పాటు కాంగ్రెస్ మహిళా నాయకురాలు పెద్దపూడి సత్యవతి, పరిటాల సందీప్, సవరం సుబ్బారావు, కూకటి రాము తదితరులు పాల్గొన్నారు.



## దరిపల్లిలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**ఇల్లందు, సూర్య(మేజర్‌న్యూస్)** - మండలపరిధిలోని సత్యనారాయణపురం కొత్తూరు గ్రామం శివారులో గల దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (బీటెక్, పాలిటెక్నిక్, ఎంబీఏ, ఎంటెక్) లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా,భక్తి ఉత్సాహంగా నిర్వహించారు. ఉదయం ప్రాంగణం భక్తి గీతాలతో మారుమ్రోగింది ప్రధాన అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ జెండా ఊపి ఉట్టి కొట్టే వేడుకలను ప్రారంభించారు. ఈ వేడుకల్లో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. దరిపల్లి విద్యాసంస్థల అధినేత, ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, కళాశాల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఎం.చిరంజీవి, ఎన్ఎస్ఎస్, యుబిఏ కోఆర్డినేటర్ శిరీష, వివిధ విభాగాల అధిపతులు శ్రీను, వెంకట్రావు మానస, ప్రియాంక, పుల్లయ్య, రవికుమార్, రవి, కళాశాల సిబ్బంది ప్రసన్న, శ్రీనివాస్, శ్రావణి, మమత రహమతుల్లా, రాంబాబు, సాదిక్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## నారాయణపురం ఎస్టి పేటలో నీటి కష్టాలు

### పట్టించుకోని అధికారులు

**అశ్వారావుపేటరూరల్, సూర్య (మేజర్ న్యూస్)**- మండల పరిధిలోని నారాయణపురం కాలనీ నాయకుల (ఎస్టి) పేటలో రెండు నెలల నుండి నీళ్లు రాక గిరిజనులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. వివరాల్లోకి వెళితే రెండు నెలలు క్రితం వాటర్ ట్యాంక్ సంబంధించి మోటరు పనిచేయటం లేదు. అదే పేటలో ఉన్న చేతి పంపు కూడా పనిచేయటం లేదు. ఈ విషయాన్ని సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ప్రయోజనం లేదని ఎస్టి మహిళలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. అధికారులు స్పందించి, మోటర్‌కి మరమ్మత్తులు చేసి నీళ్లు అందించాలని, లేకపోతే. ఆర్ అండ్ బి ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేస్తామని తెలిపారు. ఇదే విషయంపై చరవాణి ద్వారా పంచాయతీ కార్యదర్శుని వివరణ కోరగానిధులు లేనందున పనులు చేయలేకపోతున్నామని త్వరలోనే మోటర్ రిపేరు చేసి నీళ్లు అందిస్తామని తెలిపారు.






# భారీ వర్ష సూచన

### రెడ్ అలర్ట్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)**- వాతావరణ శాఖ తెలిపినట్లుగా శనివారం సాయంత్రం నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ క్రమంలో భద్రాద్రి జిల్లా రెడ్ అలర్ట్ లో ఉందని, అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి వెంటనే గ్రామాలు, రైతులు, స్థానిక సిబ్బంది ప్రజలకు సమాచారాన్ని చేరవేయాలని ఆదేశించారు.రైతులు ముఖ్యంగా సాయంత్రం తర్వాత వాగులు, పొలాలకు వెళ్లకూడదని హెచ్చరిస్తూ, ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ప్రమాదాల సందర్భంలో లేదా సహాయం కావాలనిపించినప్పుడు, ఇప్పటికే ఏర్పాటు చేసిన కంట్రోల్ రూములను సంప్రదించవచ్చునని తెలిపారు.కలెక్టర్ ఆఫీస్, భద్రాద్రి కొత్తగూడెం, పాల్వంచ 08744-241950, 93929 19743 (వాట్సప్), సబ్ కలెక్టర్ ఆఫీస్, భద్రాచలం 08743-232444, 93479 10737 (వాట్సప్), ఐ టి డీ ఏ, భద్రాచలం 79952 68352 ప్రత్యేక కంట్రోల్ రూమ్ నంబర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఏవైనా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు కంట్రోల్ రూమ్ నంబర్లకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన జిల్లాస్థాయి జట్లు





**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)**- కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్ మైదానంలో జరిగిన వాలీబాల్ ఎంపికలలో బాలురు, బాలికల అండర్ 15 ఏజ్ గ్రూప్ జట్లను ఎంపిక చేయటం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, స్కూల్ గేమ్ ఫెడరేషన్ సెక్రటరీ వాసిరెడ్డి నరేష్ తెలియజేశారు. ఈ జట్లు ఈనెల 18,19న హైదరాబాద్ లోని సరూర్ నగర్ లో జరుగు తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎంపికల కొరకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. అక్కడ ఎంపికలు ముగిసిన పిదప అదే తెలంగాణ రాష్ట్ర స్థాయి జట్టును రాష్ట్రం తరపున దేశస్థాయిలో ఆడుట కొరకు పూణే పంపడం జరుగుతుందని అదేవిధంగా పూణేలో ఇండియా తరుపున ఆడే జట్టును సెలెక్ట్ చేసి చైనాలో జరిగే అండర్ 15 ప్రపంచస్థాయి బాల బాలికల వాలీబాల్ టోర్నమెంట్ కు పంపటం జరుగుతుందని తెలిపారు. ఈఎంపికలలో వ్యాయామ ఉపాధ్యాయులు యనమదల వేణుగోపాల్, కొమరం వెంకటనారాయణ, కవిత, కృష్ణ, సుబ్రమణ్యం శ్రీనివాసరావు, సుజాత, సీత తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - ఎంపీడీఓ రవి

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** - రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు కారణంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు రెడ్ అలర్ట్ ఉన్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో తాళ్లూరి రవి ఒక ప్రకటనలో సూచించారు. జిల్లా రెడ్ అలర్ట్‌లో ఉందని, వాతావరణ శాఖ తాజా సమాచారం ఇవ్వడంతో రాత్రి సమయంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. కురుస్తున్న భారీ వర్షాలకు కాలువలు, వాగుల పరివాహక ప్రాంతాల గ్రామాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. వర్షాలకు వంతెనలు,చెప్టాలు,వాగుల వద్ద వరద ప్రవాహం ఎక్కువగా ఉంటుందని,ఎట్టి పరిస్థితుల్లో వాటిని దాటి వెళ్లే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. వరద ఉధృతిని అంచనా వేయక మునిగిపోయే ప్రమాదం ఉంటుందని తెలిపారు.రాత్రి వేళల్లో వర్షం పడుతున్న సమయంలో ప్రయాణాలు చేయవద్దన్నారు.బలమైన గాలులు వీస్తున్న సమయంలో కరెంటు స్తంభాలు,తీగల వద్దకు అసలు వెళ్ళవద్దని మండల ప్రజలకు ఆయన సూచించారు.



## భారీ వర్షానికి పొంగుతున్న వాగులు,వంతెనలు





ఉధృతంగా ప్రవహిస్తున్న తుమ్మల వాగు,పెద్దవాగు

### ప్రమాదాలు సంభవించకుండా చర్యలు చేపడుతున్న పోలీస్,మండల అధికారులు



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**- మండలంలో శనివారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి తుమ్మల వాగు,పెద్ద వాగులు ఉధృతంగా ప్రవహించాయి. రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా వాగుల్లోకి వరద నీరు భారీగా చేరి పోటెత్తాయి. మండలంలోని జడలచింత జూలూరుపాడు గ్రామాల మధ్య తుమ్మల వాగు భారీ స్థాయిలో ప్రవహించింది. అన్నారుపాడు గుండ్లరేవు మధ్యలో అలుగువాగు,పెద్దవాగు లు వరద నీటితో తీవ్రస్థాయిలో పారుతున్నాయి. కుండపోత వర్షానికి పలు గ్రామాల్లో ఇళ్లలోకి వరద నీరు చేరింది. బేతాళపాడు పడమటి నర్సాపురం గ్రామాల మధ్య,గుల్లరేవు అన్నారుపాడు గ్రామాల మధ్య ఉదయం రాకపోకలను నిలిపివేసారు. పరిధిలోని వాగుల వద్ద ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా జూలూరుపాడు పోలీసులు,మండల యంత్రాంగం ముందుస్తు చర్యలు చేపట్టారు. జూలూరుపాడు ఎస్సై బాధావత్ రవి వాగుల వద్దకు వెళ్లి పరిస్థితులను పర్యవేక్షించారు. ఎంపీడీవో తాళ్లూరి రవి ఆధ్వర్యంలో ఎంపీఓ తులసీరామ్ గ్రామపంచాయతీల కార్యదర్శులను అప్రమత్తం చేసారు. పొంగుతున్న వాగులు,వంతెనల వద్ద జాగ్రత్త చర్యలు చేపట్టారు. ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వాగును దాటకుండా రోడ్డుకు ఇరువైపులా పంచాయతీ ట్రాక్టర్లను అడ్డుపెట్టించారు. వరద ఉధృతి తగ్గేవరకు ప్రజలు వాగును దాటే ప్రయత్నం చేయవద్దని పోలీసులు, మండల అధికారులు హెచ్చరించారు.

# గొర్రెల పంపిణి పథకంలో అక్రమాలను వెలికితియాలి

## - జిఎంపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మామిళ్ళ వెంకటేశ్వర్లు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**


గత ప్రభుత్వ హయాంలో యాదవ కురుమల సంక్షేమానికి ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకంలో అక్రమంగా తిన్న గొర్రెల డబ్బును కక్కించాలని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం(జీఎంపీస్) రాష్ట్ర కమిటీ సభ్యులు మామిళ్ల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామంలో జిఎంపిఎస్ జనరల్ బాడీ సమావేశంలో ఆదివారం నిర్వహించారు. జిల్లా కమిటీ సభ్యుడు గాయం తిరుపతిరావు హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వం యాదవ కురుమలను కోటీశ్వరులను చేస్తామని ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకంలో యాదవ కురుమలకంటే ఎక్కువగా కొంత మంది పశుసంవర్ధక శాఖ అధికారులు, దళారులు లాభపడ్డారని అన్నారు. అవినీతిని అరికట్టాలని జీఎంపీస్ ఆధ్వర్యంలో పలుమార్లు విన్నవించినా పట్టించుకోలేదని అన్నారు. గతంలో ఏసీబీ విచారణలో 700 కోట్లు అవినీతి జరిగినట్లు ప్రకటించగా, ప్రస్తుతం ఈడి వెయ్యి కోట్ల అవినీతి జరిగినట్లు ప్రకటిం చింది. ఈ కేసుల విచారణ మరింత వేగవంతం చేసి అన్ని జిల్లా, మండల స్థాయిలో పూర్తిస్థాయిలో వివరాలు రాబట్టాలని కోరారు. సమగ్ర విచారణ జరిపితే మరిన్ని కోట్ల అవినీతి బయటపడే అవకాశం ఉందని తెలిపారు. అధికారులు, దళారుల అవినీతి డబ్బును వెంటనే కక్కించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇదే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి సాకుతో గొర్రెల పంపిణీ పథకాన్ని పక్కకు పెట్టే కుట్ర చేస్తుంది. అది గనుక జరిగితే యాదవ కురుమలు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. 50 సంవత్సరాలు నిండిన పెంపకందార్లకు ఐదువేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి కోటయ్య పాశం తిరుపతిరావు రంగయ్య రాములు పాల్గొన్నారు.

# ఉధృతంగా మున్నేరుకు పెరుగుతున్న వరద

- 14 అడుగులకు చేరిన నీటిమట్టం
- మరింత పెరిగే అవకాశం ఉందని అధికారుల ప్రకటన
- 16 అడుగులకు చేరితే మొదటి ప్రమాద సూచిక జారీ.

**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :**





ఖమ్మం రూరల్ మండలంలో ఏదులాపురం మున్సిపాలిటీ సమీపంలో గల మున్నేరు వాగుకు శనివారం ఉదయం నుంచి వరద ఉధృతి అంచెలంచెలుగా పెరుగుతూ వస్తుంది. తెల్లవారు జామున 8 అడుగుల వద్ద ఉన్న మున్నేరు వరద ఉధృతి గంట గంటకు పెరుగుతూ సాయంత్రం 4 గంటలకు 14 అడుగుల వరకు చేరింది. విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా డీసీపీ ప్రసాద్ రావు, ఖమ్మం రూరల్ ఏసీబీ తిరుపతిరెడ్డి, ఏదులాపురం మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి మున్నేరు పరివాహక ప్రాంతాలను పరిశీలించారు. మున్నేరు వాగు ప్రభావం పెరుగుతున్నందున ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ విసిటింగ్ చేసినారు లోతట్టు ప్రాంతంలో ఉన్న ప్రజలతో మాట్లాడుతూ అప్రమంతంగా ఉండాలని. ప్రజలు ఏ విధంగా ఇబ్బంది పడకూడదని ముందస్తు జాగ్రత్తగా సిబ్బందిని కేటాయించినారు. ప్రజలకు ఇబ్బంది పడకుండా హెల్ప్ డెస్క్ ను సంప్రదించండి అని తెలియజేసినారు. అధికారులు శానిటరీ ఇన్స్పెక్టర్ వార్డ్ ఆఫీసర్ స్పెషల్ ఆఫీసర్. గ్రామ పెద్దలు పాల్గొన్నారు. వరద ఉధృతిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, పరిహాక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఒకవైపు ఆకీరు మరోవైపు మున్నేరు వరద ఉధృతి క్రమంగా పెరుగుకుంటూ వస్తుంది. నర్సంపేట, పరకాల, ఇల్లెందు, మహబూబాబాద్ ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో మున్నేరు వరద తాకిడి పెరిగింది. వర్ధన్నపేట, హనుమకొండ, తొర్రూరు తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి ఆకీరు పొంగి ప్రవహిస్తుంది. ఫలితంగా ఖమ్మం సమీపంలో మున్నేరుకు వరద తాకిడి పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలుపుతున్నారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా క్విజ్,వేషధారణ పోటీలు

## - విజేతలకు ఎమ్మెల్యే మట్టా రాగమయి బహుమతులు అందజేత.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదిన సందర్భంగా స్థానిక జవహర్ నగర్ లోని రుక్మిణీ సత్యభామా సమేత కృష్ణాలయంలో శనివారం విద్యార్థులకు క్విజ్, శ్రీకృష్ణ వేషధారణ పోటీలు నిర్వహించారు. శ్రీకృష్ణుని జీవిత చరిత్రపై జరిగిన క్విజ్ లో ప్రధమ,ద్వితీయ, తృతీయ బహుమతులను టాలెంట్ స్కూల్, విశ్వశాంతి విద్యాలయం, జిల్లా పరిషత్ ఎన్టీఆర్ నగర్ ఉన్నత పాఠశాల గెలుచుకున్నారు. శ్రీకృష్ణ వేషధారణలో చిన్నారులు విలాసకవి నిహిర, జి.జోవిత,బి.భవిష్య ప్రధమ,ద్వితీయ, తృతీయ బహుమతులను అందచేశారు. విజేతలకు సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ బహుమతులు అందచేశారు. విశ్వశాంతి విద్యాలయం విద్యార్థుల కోలాట ప్రదర్శన ఆహూతులను అలరించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిర్వాహకులను అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,చల్లగుళ్ళ నరసింహారావు, తోట సుజలరాణి,ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే

**వైరా సూర్య మేజర్ న్యూస్ః-**

వైరా నియోజకవర్గ విద్యుత్ శాఖ కార్యకలాపాలను శనివారము ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ గారు, సంబంధిత అధికారులతో నేడు సమీక్ష జరిపారు. నియోజకవర్గంలో విద్యుత్ సరఫరా తీరుతెన్నులను, అభివృద్ధి పనులను సమీక్షించారు నియోజకవర్గంలో నూతనంగా చేపట్టవలసిన విద్యుత్ సబ్స్టేషన్ లను మరియు గ్రామాలలో కావలసిన విద్యుత్ లైన్ల ప్రతిపాదనలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ఇళ్ళ పైనుంచి వెళుతున్న లైన్లను తొలగించుటకు కావలసిన అంచనా ప్రతిపాదనలను కూడా సమీక్షించారు. గిరిజనుల వ్యవసాయబావులకు విద్యుత్ లైన్లు వేయుటకు అటవీ శాఖ అభ్యంతరాలను పరిశీలించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి, డివిజనల్ ఇంజనీర్లు, బండి శ్రీనివాసరావు, నంబూరి రామారావు , రాములు, బద్రు పవార్, మరియు సంబంధిత నియోజకవర్గ ఏడీఈలు, ఏఈలు పాల్గొన్నారు.



# తాటిపూడిలో వర్షపు నీరును జెసిబి తో తొలగించిన జవాజి నాగరాజు

**వైరా సూర్య మేజర్ న్యూస్ః-**



వైరా మండలం తాటిపూడి గ్రామంలో కురిసిన వర్షానికి నీళ్లు పోకుండా నిల్వ ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ నాయకుడు జవ్వాజి నాగరాజు తన సొంత డబ్బులతో జెసిబిని తీసుకెళ్లి నీరు నిల్వ ఉన్న ప్రాంతం నుంచి నీరుని తొలగించారు అదేవిధంగా గ్రామంలో పలుచోట ఉన్న నీరు నిలువలను తొలగించి రోడ్డు పక్కన శుభ్రపరిచారు ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# పునరావాస కేంద్రాన్ని సందర్శించిన వైరా ఏసీపీ రహేమాన్





**వైరా సూర్య మేజర్ న్యూస్ః-**

వైరా ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని వైరా ఏసీపీ రహేమాన్ సందర్శించి, బాధితులతో మాట్లాడారు. వరద ఉధృతికి వైరా చెరువు సమీపంలోని రాజీవనగర్ కాలనీలో వరద నీరు చేరడంతో వైరా ఏసీపీ సందర్శించి, రెవెన్యూ, మున్సిపల్ అధికారుల సహాయంతో ముంపు బాధిత కుటుంబాలను వైరా ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి సురక్షితంగా తరలించారు.

# అంగరంగ వైభవంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**



మండల పరిధిలోని నాయకన్ గూడెం శాంతినికేతన్ పాఠశాలలో 1999.,2000 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం బీవీ రెడ్డి ఫంక్షనల్ పాలేరు లో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. పూర్వ విద్యార్థులు ఒకరినొకరు స్నేహభావంతో పలకరించుకుంటూ ఆటలు పాటలతో పాఠశాల ప్రాంగణం మార్మోగే విధంగా వారు జరుపుకున్నారు. అందులో భాగంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం పూర్వ విద్యార్థినీ విద్యార్థులు చక్కటి విందును ఏర్పాటు చేసి అందరూ కుటుంబ సమేతంగా ఆ విందును ఆరగించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కాంపాటి యాదగిరి, చెరుకుపల్లి చంద్రయ్య, కృష్ణమూర్తి, నాగేశ్వరరావు, వెంకన్న,సైదులు, శ్రీను విద్యార్థులు చిరంజీవి గటేశ్వర్లు, మల్సూరు, అనీల్, నరసింహ గౌడ్, రాఘవేంద్ర,జయ శ్రీ, అరవింద తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్‌తో నిరుపేదలకు ఊరట

## -మండల కాంగ్రెస్ నాయకులు సూర్యదేవర సుధాకర్



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
సీఎం రిలీఫ్ ఫండ్ తో నిరుపేదలకు ఎంతో ఊరట కలుగుతోందని, అనారోగ్యంతో సతమతమవుతూ వైద్యం చేయించుకోవటానికి ఇబ్బంది పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఆర్థిక చేయూత కలుగుతోందని మండల కాంగ్రెస్ నాయకులు సూర్యదేవర సుధాకర్ రావు పేర్కొన్నారు. మండల పరిధిలోని నారాయణపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తినేని తిరుపతయ్య, గ్రామ కాంగ్రెస్ కమిటీతో కలిసి నలుగురు లబ్ధిదారులకు సుమారు రూ. 60 వేలు విలువ చేసే చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ అనంతరం ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సిఫారసుతో గ్రామానికి చెందిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు అనతి కాలంలోనే చెక్కులను పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అన్నారు.. గ్రామానికి చెందిన సిఆర్ఎంఎఫ్ లబ్ధిదారులకు చెక్కులు అందే విధంగా కృషి చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయక త్వానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాకాని హనుమంతరావు ,బండి పవన్ ,కోట యువరాజు కోట శ్రీనివాసరావు ,కోట శరాబంది ,కుంటముక్కల ప్రభా కర్ ,కరివేద హరి, కరివేద శ్రీనువాసరావు ,కోట చిరంజీవి ,పొన్నం రామారావు ,అంచ భాస్కరరావు, నర్సింశెట్టి నరేష్, కుంటముక్కల వెంక టేశ్వరరావు, చింతల రాధాకృష్ణ, కొంగల ప్రభాకర్, కరివేద వెంకటేశ్వరరావు ,బోయపాటి చిన్న బుల్లి తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు, పాలేరు రిజర్వయర్ ప్రాంతాలను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా ఖమ్మం మున్నేరులో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట మున్నేరు, పాలేరు రిజర్వయర్ ప్రాంతాలను అడిషనల్ డీసీపీ లా& ఆర్డర్ ప్రసాద్ రావు సందర్శించి, పోలీస్ అధికారులను, స్థానిక ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీట మునిగిన రోడ్లు,వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, చేపల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటవద్దని, యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 871265 9111 సమాచారం అందించాలని సూచించారు. వాగుల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసే సేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

చెరువులు,వరద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపో కలను నిషేధించాలని పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు.

# ఇంటి వద్దకే కళ్యాణ లక్ష్మి , సీ ఎమ్ ఆర్ ఫ్ చెక్కులు

## – లబ్ధిదారులకు చెక్కులను ఇంటి ఇంటికి వెళ్లి అందించిన ఎమ్మెల్యే మట్టా.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్**
ప్రజల వద్దకే పాలన అంటూ నియోజకవర్గ ప్రజల కష్టసుఖాన్ని తెలుసుకుంటూ కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ కు సంబంధించిన చెక్కులను స్వయంగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ప్రతి లబ్ధిదారుని ఇంటికి వెళ్లి వారితో మాట్లాడి చెక్కులను అందజేసినారు. ఈ కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి పట్టణం లో 5 వార్డు, 17 వ వార్డ్, జవహర్ నగర్, ఎన్టీఆర్ నగర్ కాలనీ, బై పాస్ రోడ్, మసీద్ రోడ్,కిన్లే ఫ్యాక్టరి కాలనిల్లో కళ్యాణ లక్ష్మి చెక్కులు మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎమ్మెల్యే అందజేసి మండల పరిధిలోని రుద్రాక్షపల్లి గ్రామం లో, తాళ్లమాడ గ్రామం లో మరియు పాకాల గూడెం గ్రామం లో కళ్యాణ లక్ష్మి చెక్కులు మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కులు కళ్యాణ లక్ష్మి చెక్కులు 11 అందజేసి ప్రతి ఇంటికి వెళ్లి నేరుగా కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులను కలుసుకొని, వారి ఇంట జరిగిన పెళ్లి కార్యక్రమాలను ఒక ఆడపడుచుగా తెలుసుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అందిస్తున్న కళ్యాణ లక్ష్మి పథకం గురించి మరియు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వ పథకాలు గురించి తెలియజేస్తున్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ నేరుగా ఊరు, ఊరు మరియు ఇంటి, ఇంటికి వెళ్ళటం ద్వారా ప్రజా సమస్యలు తెలుస్తున్నాయి అని, వాటిని పరిష్కరించటం నా మొదటి బాధ్యత అని అంతే కాకుండ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అంది ంచటం మన అందరి బాధ్యత అని అందుకే ఎల్లప్పుడూ ప్రజల్లో ఉంటు న్నాము అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ అధికారులు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, మాజీ కౌన్సిలర్స్, కాంగ్రెస్ మహిళా నాయకురాలు కుమారి, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణ రావు, కమల్ పాషా, మానుకోట ప్రసాద్ మరియు సత్తుపల్లి పట్టణం, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఏదులాపురం మున్సిపాలిటీ శ్రీరామ్ నగర్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**ఏదులాపురం మున్సిపాలిటీ సూర్య మేజర్ న్యూస్ :**
ఏదులపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ లో 28వ వార్డు శ్రీరామ్ నగర్ నందు శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉట్టికొట్టే కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భూక్య సురేష్ నాయక్ ,వెంపటి రవి ,పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్.పి చారి ,కళ్లెం శేషి రెడ్డి ,వెంపటి వెంకన్న,కేసిరెడ్డి సురేష్ రెడ్డి ,సుంకర రమేష్ మరియు శ్రీరామ్ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొని ఉట్టికొట్టే కార్యక్రమాన్ని భక్తిశ్రద్దలతో ఆనందంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిలవగానే ఎన్ని పనులు ఉన్నా మాకోసం వచ్చి కార్యక్రమాన్ని తమ చేతుల మీదుగా ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కాలనీవాసులు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

# మున్సిపల్ కమిషనర్‌కు సిపిఐ నేతల శుభాకాంక్షలు



**ఏదులాపురం మున్సిపాలిటీ సూర్య మేజర్ న్యూస్ :**
ఏదులాపురం మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డిని వరంగల్ క్రాస్ రోడ్ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ సేవలకు గాను ప్రశంసా పత్రాన్ని అందుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపాలిటీని మరింత అభివృద్ధి పథంలో నడపాలని ఆయనకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దండి రంగారావు, వెంపటి సురేందర్, రజబెల్లి ,కోట శ్రీనివాస్ రెడ్డి , నిమ్మనబోయిన పాండురంగ ,దేవా సిపిఐ సోషల్ మీడియా ఇంచార్జ్ రెబగొండ్ల గోపి తదితరులు ఉన్నారు.

# ఉత్తమ తహశీల్దార్ గా రమాదేవి



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
మండలంలోని తహశీల్ కార్యాలయంలో తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న మద్దెల రమాదేవి 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ల చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. కొద్దికాలంలోనే ఉన్నతమైన స్థాయిలో పేరు సంపాదించుకున్న తహశీల్దార్ రమాదేవి కి ఈ ప్రశంసా పత్రం రావడంతో స్థానిక కార్యాలయ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మండల ప్రజా ప్రతినిధులు, మండల వాసులు హర్షం వ్యక్తం చేశారు. విధుల్లో అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించినందుకు వారు సాధించిన ప్రతిభా ఆధారంగా ఎంపిక చేసి ప్రశంస పత్రాన్ని అందజేశారు.

# ప్రధాన రహదారిపై కూలిన భారీ వృక్షం




**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
మండలంలోని వైరా– జగ్గయ్యపేట ప్రధాన రోడ్డు మార్గంలోని రావినూతల– జానకిపురం గ్రామాల మధ్య శనివారం భారీ వృక్షం రోడ్డుపై కూలింది. ఎన్నో ఏళ్లుగా పెద్ద పెద్ద ఊడలతో ఉన్న ఆ వృక్షం ఒక్కసారిగా రోడ్డుపై పడిపోవడంతో వాహన రాకపోకలకు పూర్తిగా అంతరాయం ఏర్పడింది. భారీ వృక్షం రోడ్డుపై పడే సమయంలో అటువైపుగా ఎటువంటి వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ట్రాఫిక్ అంతరాయం కలగడంతో వైరా – జగ్గయ్యపేట ప్రధాన రహదారిలో పెద్ద ఎత్తున వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న స్థానిక ఎస్ఐ పొదిలి వెంకన్న తన సిబ్బందితో కలిసి హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని రోడ్డుపై పడి ఉన్న భారీ వృక్షాన్ని ప్రొక్లైన్ తో తొలగించారు. దీంతో వాహన రాకపోకలు యధావిధంగా కొనసాగాయి.

సూర్య www.suryaa.com



# మున్నేరు వరద నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి.....

**-అనుదీప్ దురిశెట్టి**

**-ఎగువ నుండి వచ్చే వరదను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలి**

**-ముంపుకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాల ఏర్పాటు**

**-అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్ లో 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్**

**-ఖమ్మం నగరం, పెద్దతండా మున్నేరు పరివాహక ప్రాంతాలను పర్యటించి ఎగువ నుంచి ప్రవహించే వరద ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**















**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. మున్నేర నది పరివాహక ప్రాంతాల ముందస్తు జాగ్రత్తల కోసం శనివారం ఖమ్మం నగరంలోని కాల్వొడ్డు, మున్నేరు ఘాట్, గణేష్ నిమర్జన ఘాట్, మంచికంటినగర్, బొక్కలగడ్డ, ఖమ్మం రూరల్ మండలంలోని జలగంనగర్, కేబీఆర్ నగర్, గ్రీన్ కాకతీయనగర్ తదితర ప్రాంతాలలో మున్సిపల్ కమీషన్ అభిషేక్ ఆగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ పర్యటించారు. మున్నేరు బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నీటి క్రమమట్టం లెవల్ లను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్నేరు పరిసర ప్రాంతాలు బొక్కలగడ్డ, మంచికంటి నగర్ ఇంటింటికి తిరుగుతూ స్థానిక ప్రజలతో కలెక్టర్ ముచ్చటిస్తూ ఎగువ జిల్లాల నుండి మున్నేరు వరద పెరుగుతున్నందున అందరూ జాగ్రత్తగా ఉండాలని, అధికారులకు సహాకరించాలని, వరద ఎప్పటికప్పుడు గమనించుకోవా లని సూచించారు. మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్న దృష్ట్యా అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేం దుకు, అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు సంబంధిత విభాగాలు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పెరుగుతుందని, ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 15 అడుగుల మేర ప్రవహిస్తోందని మరో రెండు అడుగులు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని తెలిపారు. అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉన్నామని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవ ద్దని కోరారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్, పోలీస్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. వరద పెరిగే అవకాశం ఉన్నందున మున్నేరు నది, బ్రిడ్డిల పైకి ప్రజలు అనవసరంగా రావద్దని సూచించారు. వరద ఉన్న నేపథ్యంలో నీటి వనరులు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు చర్యలు తీసుకోవాలని అన్నారు .ఉధృతంగా ప్రవహించే వాగులు చెరువుల సమీపంలోని రోడ్లు, వం తెనలపై రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని, దీనికి సంబంధించి తహసీల్దార్లు, ఎంపిడిఓలు, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని



అన్నారు. ఎట్టి పరిస్థితులను సైతం తట్టుకునేలా అధికా రులు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు.

కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, మున్సిపల్, పోలీస్, ఇరిగేషన్ వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.







# పంట నష్టం పై ప్రభుత్వం వెంటనే సర్వే నిర్వహించాలి

## -టీఎస్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల వలన పంటలు దెబ్బతిన్నాయని, వెంటనే యుద్ధ ప్రాతిపదిక మీద పంట నష్టం పై సర్వే నిర్వహించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని రావినూతల, గార్లపాడు, రామాపురం తదితర గ్రామాలలో అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పత్తి, ఇతర పంటలను ఆయన సీపిఎం నాయకులు, రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ పంట చేతికి వస్తుందనుకుంటున్న సమయంలో తుపాను ప్రభావంతో కురిసిన అకాల వర్షాల వలన ప్రధానంగా పత్తి పంట జిల్లా వ్యాప్తంగా దెబ్బ తిన్నదన్నారు. అకాల వర్షాల వలన దెబ్బతిన్న పంట నష్టం పై వ్యవసాయ శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదిక మీద సర్వే నిర్వహించాలని, ఆ సర్వే ఆధారంగా రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, గొర్రెలు మేకలు పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులు చింతల చెరువు కోటేశ్వరరావు,తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు పాపినేని రామనర్సయ్య, దొండపాటి నాగేశ్వరరావు, రైతు సంఘం మండల అధ్యక్షులు కొమ్మినేని నాగేశ్వరరావు, జోనిబోయిన గురవయ్య, రావినూతల మాజీ ఎంపీటీసీ లు గండు సైదులు, బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వు

**కూసుమంచి సూర్య**

**మేజర్ న్యూస్....**



పేదల కష్టాలు తీర్చడమే ప్రజా ప్రతినిధి నిజమైన ధర్మమని నమ్మే తెలంగాణ రెవెన్యూ గృహనిర్మాణం సమాచార శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాస రెడ్డి ఆ స్ఫూర్తిని మరోసారి ఆచరణలో చూపించారుపాలేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కూసుమంచి నందు శనివారం క్యాంపు కార్యాలయం ఇంచార్జి బీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతులు మీదుగా కూసుమంచి మండల పరిధిలోని 90 మంది లబ్ధిదారులకు రూ 30లక్షల 29000 విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం పంపిణీ చేశారుసీఎంఆర్ఎఫ్ సహాయం అందుకున్న లబ్ధిదారుల కళ్లల్లో చిరునవ్వు స్పష్టంగా కనిపిస్తుంది ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమకు ప్రభుత్వం అండగా నిలిచిందని వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయం ఇంచార్జి బీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి సీ డీ సీ చైర్మన్ యర్రబోలు సూర్యనారాయణ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మంత్రి పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓట్ చొర్కు హటావో... దేశ్కో బచావో

**-రాహుల్ గాంధీ కి మద్దతుగా కదిలిన కాంగ్రెస్ శ్రేణులు**

**-అశ్వారావుపేటలో కొవ్వొత్తుల ర్యాలీ**





**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-**

ఓట్ చొర్కు హటావో... దేశ్కో బచావో అంటూ ఓటు చోరి నరేంద్ర మోదీ గద్దేదిగు అనే నినాదాన్నికాంగ్రెస్ శ్రేణులు హోరెత్తించారు.దేశ వ్యాప్తంగా ఓటుచోరి కి పాల్పడుతున్న మోదీ, దానికి మద్దతు గా ఉన్న ఎలక్షన్ కమిషన్ కు వ్యతిరేకంగా పోరాడుతున్న రాహుల్ గాంధీ మద్దతు గా వన్ పర్సన్ వన్ ఓటు అనే నినాదం తో మోదీ పై నిరసన గా అశ్వారావుపేట పట్టణంలో కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భం గా జిల్లా కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్ బాబు మాట్లాడుతూ ఎన్నికలు ప్రజాస్వామ్యం లో భాగంగా జరగాలని, ప్రతి పౌరుడు ఓటును స్వతంత్రంగా వినియోగించుకోవాలన్నారు. ఎటువంటి అవకతవకలకు తావివ్వకుండా ఎలెక్షన్ కమిషన్ తమ పరిధుల మేరకు పని చెయ్యాలని, ఎవరికి లోబడి హక్కులను కాలరాయకూడదన్నారు.అనంతరం రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి జుపల్లి రామరావు మాట్లాడుతూ దేశ భావిభారత ప్రధాని రాహుల్ గాంధీ ఓట్ల చోరీ జరిగిందని ఆధారాలతో సహా నిరూపించారన్నారు.ఎలక్షన్ కమిషన్ కూడా వారికి సహకరించిందని ఆధారాలు వెలువడిన దానికి నైతిక బాధ్యత వహిస్తూ మోడీ గద్దె దిగాలని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేసారు.మండల నాయకులు జూపల్లి ప్రమోద్ ఏ ప్రభుత్వమైనా ప్రజాబలంతో స్వచ్ఛందంగా ప్రజలు ఓట్లు వేస్తే గెలిచి ప్రజాసేవలో నిమగ్నం అవ్వాలన్నారు. సొంత శక్తుల్ని వినియోగించి రాజ్యాంగానికి విరుద్ధంగా పార్టీలు గానీ వ్యవస్థలు గాని పనిచేయకూడదన్నారు. మండల అధ్యక్షుడు తుమ్మ రాంబాబు మాట్లాడుతూ మోడీ దొంగ ఓట్లతో గద్దెనెక్కితే ఎలక్షన్ కమిషన్ దానికి వత్తాసు పలికిందని ఇటువంటి ధోరణిని మార్చుకోవాలని, నైతిక బాధ్యతగా మోదీ గద్దెదిగాలని డిమాండ్ చేసారు.మండల నాయకులు దండాబత్తుల నరేష్ మాట్లా డుతూ ఓటుహక్కు అనేది ప్రజాస్వామ్యం కల్పించిన ప్రాథమిక హక్కు దానిని కాల రాసి ఒక వర్గానికి అనుకూలంగా మార్చుకోవడం అనేది ప్రజాస్వామ్యాన్ని ఖుని చేసినట్లేన్నారు. స్వతంత్రంగా దేశ పౌరులు తమ ఓటును వినియోగించుకోవాలని, అప్పుడే భారత రాజ్యాంగానికి దేశప్రజలు, ప్రభుత్వాలు గౌరవాన్ని అందించినట్లు అవుతుందన్నారు. ఈ రైలులో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో సామాన్యుని ఓటును మోదీ దొంగలించటం జరుగుతుందని, ఇది ప్రజాస్వామ్యాన్ని మోసంచేసినట్లే అవుతుందన్నారు. భవిష్యత్తులో మన ఓటుని ఎవరు దొంగలించబడకుండా ప్రతి ఒక్క పౌరుడు బాధ్యత తీసుకొని ఈ ఓటు చోరీ అనే ఈ కార్యక్రమాన్ని అందరం కూడా విస్తృతంగా ప్రజలకు తీసుకెళ్లాల్సిందిగా కోరారు.

# కష్టాలను ఎదిరించు సంతోషాన్ని పొందుతావు

**-డాక్టర్ కాపామురళీకృష్ణ**





**వైరాసూర్యమేజర్ న్యూస్:-**

కష్టాలను ఎదిరిస్తేనే సంతోషాన్ని పొందుతామని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ పేర్కొ న్నారు మన కర్తవ్యం ఏదో అది నిర్వహించి లాభనష్టాలు ఆలోచించకుండా చేసే ప్రతి పని లక్ష్యంతో చేస్తే మనల్ని ముందుకు తీసుకెళుతుందని కృష్ణ తత్వం బోధించిందని అన్నారు వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి పర్వదినం పురస్కరించుకొని వైరాలోని శ్రీ వరసిద్ధి వినాయక మందిరంలో ఉన్న గోవులకు జిల్లా కమిటీ సభ్యురాలు వైరా లయన్స్ క్లబ్ మహిళ కోఆర్డినేటర్ శ్రీమతి మాదినేని సునీత ప్రసాద్ నెలరోజులు సరిపడే దాన తౌడును మందిరంలో ఫాస్టిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా నిర్వాహకులకు అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ పుట్టుక ఒక యుద్ధం అని పరమాత్మ తత్వంతో పోరాడితే జన్మకు ఒక లక్ష్యం అవుతుందని ఆ లక్ష్యం చేరడమే మనం అనుసరించే మార్గమని అన్నారు నిత్యం పరమాత్మ అనుగ్రహం ఉంటే సుఖ సంతోషాలతో ఉంటారని అన్నారు కృష్ణ పరమాత్మ గీతతో కోట్ల మందికి దారి చూపించిన గురువు శ్రీకృష్ణుడని వేణుగానంతో గోవులను గోపికలను కట్టిపడేసిన గొప్ప మెజీషియన్ శ్రీకృష్ణుని అన్నారు కలియుగం ఎలా ఉంటుందో ముందే ఊహించి చెప్పిన మహానుభావుడు శ్రీకృష్ణుడని ఈ సందర్భంగా తెలిపారు వినాయక మందిరంలో పూజలు గో పూజలు చేసిన అనంతరం కృష్ణాష్టమి సేవా కార్యక్రమం నిర్వహించిన మాదినేని సునీత ప్రసాదు డాక్టర్ కాపా మురళీకృష్ణ లను మందిర నిర్వాహకులు ఘనం గా సత్కరించారు కార్యక్రమ అనంతరం 13వ వార్డులో వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనారో గ్యంతో బాధపడుతున్న తుమ్మ ఏకాంబరం కు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు మరియు లయన్స్ క్లబ్ సహకారంతో రూ 20 వేల రూపాయలను డాక్టర్ కాప మురళీకృష్ణ చేతుల మీదుగా శనివారం అందించారు ఈ కార్యక్రమాల్లో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు లయన్స్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు ఉంద్రు శ్యాంబాబు రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావ్ ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు ఉపాధ్యక్షులు రంగా సత్యనారాయణ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు కోశాధికారి గద్దె నీరజ లయన్స్ సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్ నల్లమోతు లక్ష్మీనారాయణ పుప్పాల అనంతరామయ్య పులికృష్ణార్జునరావు కొమిరి శెట్టి శ్రీధర్ శ్రీ సాయి గజానన ఉత్సవ కమిటీ సభ్యులు ఊరుకొండ శ్రీనివాసరావు ముళ్ళపాటి రంగారావు వెలిశెట్టి నరసింహారావు నాళ్ళ గంగాధర్ ఊటుకూరు నరసింహారావు గోపిశెట్టి నరసింహారావు ముటుకుల రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు జలాశయం వద్ద సెల్ఫీలు దిగితే కఠిన చర్యలు తప్పవు ఎస్సై నాగరాజు...



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

పాలేరు జలాశయం అలుగు ప్రాంతంలో సెల్ఫీలు దిగిన ప్రకృతి ప్రేమికులు పోలీసులు శనివారం చెదర గొట్టారు. ప్రమాదకరంగా అలుగు పారడంతో రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి గత కొన్ని రోజుల క్రిందట సోషల్ మీడియాలో సెల్ఫీలు నిషేధించినట్లు ప్రచారం చేసినప్పటికిని ప్రకృతి ప్రేమికులు కొందరు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ సెల్ఫీలు దిగగా సమాచారం అందుకున్న కూసుమంచి ఎస్సై నాగరాజు తన సిబ్బందిని అక్కడకు పంపించి వారిని సెల్ఫీలు దిగకుండా అక్కడి నుంచి పంపివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరోసారి ఇలా చేస్తే కఠిన చర్యలు ని అందరూ సమానమేనని పోలీస్ శాఖ తరపున హెచ్చరించారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు....





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**

మండల పరిధిలోని జానకిపురం గ్రామంలో యాదవుల సంఘం ఆధ్వర్యంలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఉదయం నుంచి శ్రీకృష్ణ భగవానునికి మంగళ తోరణం, ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. కృష్ణాష్టమి రోజు గోపూజ చేయడం అనేది ఒక ఆచారం, కృష్ణుని పూజతో పాటు గోవుని పూజిస్తారు. గోమాత లక్ష్మీదేవి స్వరూపంగా భావించి, పూజలు, ప్రదక్షిణలు చేసి నైవేద్యాలు సమర్పించి హారతులు ఇచ్చారు. గోపూజ చేయడం వలన ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఐశ్వర్యాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. సాయంత్రం స్వామివారికి గ్రామ సేవ నిర్వహించారు. భక్తుల కొరక మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా గ్రామంలో జరిగే కృష్ణాష్టమి వేడుకలలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, పలు శాఖల అధికారులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిధులను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా ఆహ్వానం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు నాగ సీతారాములు, యాకయ్య, కట్ట శివ, కర్రి మల్లయ్య, మానికాల సోమయ్య, ప్రసాద్, సత్యం, రాంబాబు, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, వెంకటనారాయణ, శంకర్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) -**

మండల పరిధిలోని కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉట్టి కొట్టే కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ క్రమంలోనే గండుగులపల్లి గ్రామానికి చెందిన నవ్య శ్రీ ఉపేంద్ర దంపతుల కుమారుడు వేదాన్ష్ రామ్ శ్రీకృష్ణుడి వేషధారణతో గ్రామంలో సందడి చేశాడు. ఈ కార్యక్రమంలో గ్రామస్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- తహసిల్దార్ భగవాన్ రెడ్డి..**



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) -**

అల్పపీడనం కారణంగా కురవనున్న భారీ వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక తహసిల్దార్ భగవాన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు వాతావరణ శాఖ జిల్లాను రెడ్ అలెర్ట్ గా ప్రకటించిన క్రమంలో వర్షాలు అధికంగా కురిసే అవకాశం ఉన్నందున ప్రజలకు పలు సూచనలు చేశారు. వాగులు చెరువులు ప్రవాహాలు ఉన్న ప్రదేశాలకు చేపల వేటకు వెళ్ళకూడదని హెచ్చరించారు. మండలంలో ఉన్న గ్రామాలలో ఎటువంటి వరద నీరు అధికంగా ప్రవహించిన వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు. భారీ వర్షాల కారణంగా పిడుగులు పడే అవకాశం ఉన్నందున వర్షాలు పడేటప్పుడు ఇంటి వద్దనే ఉండాలని ఆయన ప్రజలకు సూచించారు.

# బడ్డీకొట్టు వెనుక బడా స్కెచ్....

**-తాత్కాలికంగా ఉంటామంటూ కాళ్ళావేళ్లా**
**-అవసరానికి ఖాళీ చేయమంటే బెదిరింపులు, డబ్బుల డిమాండ్**
**- నగరంలో కొంత మంది కేటుగాళ్ల దందా**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
నగరంలో ఖాళీగా ఉన్న స్థలాలను గుర్తించి కొందరు కేటుగాళ్లు భారీ దందాలకు తెరలేపుతున్నారు. నరగంలో ఖాళీ స్థలాలను ఎంపిక చేసుకొని ముందుగా బడ్డీ కొట్లను ఏర్పాటు చేసుకొని యజమానులు వచ్చినప్పుడు కాళ్లావేళ్లాపడి మీ స్థలం శుభ్రంగా ఉంచుతామని, మీ స్థలానికి కాపలాగా ఉంటామని బ్రతుకుదెరువు, పిల్లల చదవు పేరు చెప్పి చిన్న బడ్డీకొట్టు ఏర్పాటు చేసుకుంటారు. ఆ ఖాళీ స్థలాల్లో పాన్ షాపులు , లాండ్రి షాపులు, చిన్న చిన్న డబ్బాకొట్లు పెట్టుకొని దర్జాగా కాలం వెళ్ళదీస్తున్నారు. ఇలా కాలుపెట్టిన స్థలాల్లో కొంత మంది అసాంఘీక కార్యాకలాపాలకు కూడా పాల్పడుతున్నట్లు ఆరోపణ లున్నాయి. ఇలా కొంతకాలం గడిచాక ఇదే పద్దతిలో మరో చోటా పాగ వేస్తారు. మొదటి దాన్ని ఇతరులకు కిరాయిలకు ఇచ్చి ఇదే వ్యాపారంగా మలుచుకొని అసలు స్థల యజమానులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇదే పరిస్థితి ఖమ్మం నగరంలో పాగావేసిన కొంత మంది మాత్రం స్థలాన్ని కాళీ చేయాటనికి యజమానులకి చుక్కలు చూపిస్తున్నారు. సదరు యజమానికి విషయం తెలిసి లేదా స్థల యజమాని భవన నిర్మాణం చేద్దామన్న సమయంలో అసులు విషయం బైటపడుతుంది. వారు జీవనోపాదికోసం రాలేదని ఆ స్థలం కాళీ చేయాలంటే లక్షల్లో డబ్బులు డిమాండ్ చేస్తుంటారు.

లేని పక్షంలో నాన్ బెయిల్ బుల్ కేసులు, ఏట్రాసిటి కేసులు, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించారని వేదింపుల కేసులు పెడతామని దాడులకు సైతం దిగుతున్నారు. భరించలేక స్దల యజమాని పోలీస్, మున్సిపల్ అధికారులను ఆశ్రయించినా ఫలితం శూన్యం. పోలీస్ వారు



సివిల్ కేసు అని మున్సిపల్ అధికారులు అది తమ పరిధిలోకి రాదని పక్కన పెడుతున్నారు. పొరపాటను ఏ అధికారి అయినా న్యాయం చేద్దామని ముందుకు వస్తే వారిపై ఉన్నాతాధికారులకు తప్పు డు సమాచరం ఇచ్చి కంప్లైంట్ చేయటం, కంప్లైంట్ చేసిన కాపీని కలెక్టర్, సియంఓ, గవర్నర్, ఆర్టీఐ అని అందరికి పంపించిన సదరు అధికారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అయినా సరే ఏ అధికారిపైన ఏంక్వైరీ నిమిత్తం ముందుకు వస్తే వారిని వ్యక్తి గతంగా టార్గెట్ చేస్తూ సమాచార హక్కు చట్టం, ప్రైవేట్ కేసులు వారు ఇవ్వలేని సమాచారం అడుగుతూ తగిన సమాచారం ఇవ్వలేదని సమాచార కమీషనర్, కోర్టులలో కేసులు వేస్తున్నారు. సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి స్థలయజమానులకు న్యాయం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండలం లోని వివిధ గ్రామాలలో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.పలువురు తల్లిదండ్రులు చిన్నారులకు శ్రీ కృష్ణుడు వేషదారణతో అలంకరించారు.స్థానిక శ్రీ సంతాన వేణు గోపాలస్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేలకొండపల్లి, మంగాపురంతండా,వివిధ గ్రామాలలో ఉట్టి కొట్టే పండుగ ను ఉత్సవంగా జరిపారు.



## స్థానిక ఎన్నికలు నిర్వహించే దమ్ము లేని ప్రభుత్వం పాలన

**-గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**
**-కుర్చీని కాపాడుకునేందుకు ఆరాటపడుతున్న సీఎం**
**-బీజేపీ రాష్ట్ర నాయకులు డి.వాసుదేవరావు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ము కాంగ్రెస్ కు లేదని బీజేపీ రాష్ట్ర నాయకులు దేవకీ వాసుదేవరావు అన్నారు. మండల కేంద్రంలో శనివారం మాజీ ప్రధాని ఏబీవాజ్పేయ్ వర్ధంతి ని నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో పంచాయతీ పాలకవర్గాలు గడువు ముగిసి రెండేళ్లు దాటినా...ఎన్నికలు నిర్వహించలేని దుస్థితిలో ఉన్నారని ఆరోపించారు. కాంగ్రెస్ వర్గ పోరు వలన పాలన ను గాలికొదిలేసి... సొంత ఏజెండా ను అమలు చేస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో అధికారం కోసం ఆరు గ్యారంటీలు 420 హామీలు ఇచ్చారని అన్నారు.కానీ నేడు ఆచరణలో విఫలమయ్యారని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని సూచించారు.అందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లో పనిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అన్ని సామాజిక వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు.వాజ్పేయి దేశం కు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భువనాసి దుర్గారావు,మన్నె కృష్ణారావు,మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్,మల్లెబోయిన గోవిందరావు,సూరేపల్లి జ్ఞానరత్నం,బాజా రామకృష్ణ కొండ హర్షపురాణం దివాకర్,శివయ్య, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## 24న వురిమళ్ల ఫౌండేషన్ వార్షికోత్సవ మహోత్సవం

**- 'భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారం అందుకోనున్న ప్రముఖ కవి మాల్యాశ్రీ**
**- వురిమళ్ల శ్రీరాములు, వురిమళ్ల పద్మజ స్మారక కథల, కవితల పోటీల విజేతలకు పురస్కారాలు**
**- బాలల కథల పోటీల సంకలనం ఆవిష్కరణ**




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఈ నెల 24న ఖమ్మంలోని బివికె హాల్లో వురిమళ్ల ఫౌండేషన్ వార్షికోత ్సవ మహొత్సవాన్ని నిర్వహించనున్నట్లు వ్యవస్థాపకులు భోగోజు ఉపేందర్రావు, వురిమళ్ల సునంద(భోగోజు) తెలిపారు. ఖమ్మంలోని ప్రెస్క్లబ్లో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వురిమళ్ల సునంద మాట్లాడుతూ సమాజంలో తనకు గుర్తింపు తెచ్చిన అక్షరం రుణం తీర్చుకునేందుకు 2019లో వురిమళ్ల ఫౌండేషన్ను ప్రారంభిం చామన్నారు. 'మా తాత నేర్పిన విలువలతో నా జీవితం సాగింది. సోదరి లాగా కాకుండా అమ్మ తర్వాత అమ్మగా సేవలు చేసిన నా సోదరి అత్త, భర్తల రాక్షసత్వానికి బలైంది. వారిద్దరి జీవితాలను ఈ సమాజానికి గుర్తు చేసేందుకు వారి పేరు మీదన కథల, కవితల పోటీలు నిర్వహిస్తూ నగదు పురస్కారాలు అందచేస్తున్నాం. మా వారిని, వారి కుటుంబ సభ్యులను ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్దిన మా అత్త, మామ పేరు మీద ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎనలేని సాహిత్య సేవ చేస్తున్న సాహితీ మూర్తులకు భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక సాహిత్య పురస్కారం అందచేస్తున్నామని తెలిపారు. అంతేగాకుండా ప్రతి ఏడాది అంతర్జా తీయ స్థాయిలో వర్ధమాన రచయితలతో పాటు బాలలకూ కథలు, కవితల పోటీలు నిర్వహిస్తూ పురస్కారాలను అందచేస్తున్నామన్నారు.

**భోగోజు సముద్రమ్మ - పురుషోత్తం పురస్కారం :**
ప్రతి ఏడాది ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని లబ్ధప్రతిష్టులైన సాహితీవేత్తలకు భోగోజు సముద్రమ్మ - పురుషోత్తం పురస్కారంతో పాటు పది వేల నగదు బహుమతిని అందచేస్తున్నామని సునంద తెలిపారు. ఈ ఏడాది ప్రముఖ కవి మాల్యాశ్రీకి ఈ పురస్కారాన్ని అందచేయనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారాన్ని 2019లో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభినవ మొల్ల చక్రవర్తుల లక్ష్మీ నర్సమ్మకి, 2020లో ప్రముఖ సాహితీ వేత్త, ఆంగ్ల అధ్యాపకులు కీ.శే పొత్తూరి వేంకట సుబ్బారావుకు, 2021లో ప్రముఖ కవి, రచయిత, అధ్యాపకులు డాక్టర్ దిలావర్కి, 2022 లో ప్రముఖ కవయిత్రి, తెలంగాణ గజల్ రచయిత్రి కీ.శే భైరి ఇందిరకి, 2023లో ప్రముఖ రచయిత, నంది అవార్డు గ్రహీత తాటికొండాల నర్సింహారావుకు, 2024లో ప్రముఖ కథా రచయిత్రి సమ్మెట ఉమాదేవికి అందచేశామని తెలిపారు.

**వురిమళ్ల శ్రీరాములు, వురిమళ్ల పద్మజ స్మారక కథల, కవితల పోటీలు :**
అంతర్జాతీయ స్థాయిలో వురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పోటీలు, వురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీలు నిర్వహించామని, విజేతలకు ఈ వార్షికోత్సవంలో నగదు పురస్కారాలను అందచేయనున్నామని సునంద తెలిపారు. వురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పోటీల్లో 5 వేల నగదు పొందిన ప్రథమ బహుమతిని రంగనాథ్ సుదర్శన్(ఇల్లందు) రాసిన మైలంటని మహాలక్ష్మీ కథ, 4 వేల నగదు పొందిన ద్వితీయ బహుమతిని యస్వీ కృష్ణ(హైదరాబాద్) రాసిన ఇంథనం కథ గెలుచుకుందన్నారు. 3వేల నగదు పొందిన తృతీయ బహుమతిని జివి హేమలత(గుంటూరు) రాసిన గ్రహణం కథ గెలుచుకుందన్నారు. వెయ్యి రూపాయల కన్సోలేషన్ బహుమతులను మంత్రిపగడ శ్రీనివాసరావు(ఖమ్మం), పెమ్మరాజు విజయరామచంద్ర(హైదరాబాద్), ఎస్బిఎస్ శ్రీనివాస్ పోలిశెట్టి(కాకినాడ) రాసిన కథలు గెలుచుకున్నాయన్నారు. వురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీల్లో 4 వేల నగదు ప్రథమ బహుమతిని చిందం రమేష్(జగిత్యాల) రాసిన కవిత, 3 వేల నగదు ద్వితీయ బహుమతిని పొత్తూరి సీతారామరాజు(కాకినాడ) రాసిన సాగనీ పయనం కవిత, 2 వేల నగదు తృతీయ బహుమతిని అవ్వారు శ్రీధర్బాబు(నెల్లూరు) రాసిన జూమ్ చెయ్ కవిత గెలుచుకుందన్నారు. వెయ్యి రూపాయల పొందే కన్సోలేషన్ బహుమతులను శింగరాజు శ్రీనివాసరావు(ఒంగోలు), కటుకోజ్వల రమేష్(ఖమ్మం), మామిడిశెటిట శ్రీనివాసరావు(పశ్చిమగోదావరి) రాసిన కవితలు గెలుచుకున్నాయన్నారు.

**బాలసాహిత్య సేవ :**
'నాకిష్టమైన బాలసాహిత్యాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా విద్యార్థులకు కథల, కవితల పోటీలు నిర్వహిస్తూ విజేతలకు బహుమతులు అందచేస్తున్నామని' సునంద తెలిపారు. ఇప్పటికే బాలల కోసం అనేక రచనలు చేశాను. ప్రతి ఏటా బాలలతో రాయించి పుస్తకాన్ని తీసుకొస్తున్నామని తెలిపారు. ఈ వార్షికోత్సవంలో రెండు పుస్తకాలను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. వార్షికోత్సవ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి ప్రముఖ కవులు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సాహితీవేత్తలు, సాహితీ అభిమానులు, కవులు, రచయితలు, కళాకారులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో శ్రీకర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో

**-ఈనెల 30న పెన్షన్ దారుల మహా గర్జన సభ**
**-మహా జననేత మందకృష్ణ మాదిగ రాక**
**-ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు తూరుగంటి అంజయ్య మాదిగ వెల్లడి**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

సెప్టెంబర్ తొమ్మిదిన సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో లక్షలాది మందితో వికలాంగుల చైత పెన్షన్ దారుల మహా గర్జన జరుగుతుందని ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు పాలేరు నియోజకవర్గం ఇన్చార్జి తూరుగంటి అంజయ్య వెల్లడించారు.నేలకొండపల్లి మండల కేంద్రంలో ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశంలో మహాజన సోషలిస్ట్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి తూరుగంటి అంజయ్య మాట్లాడుతూ...సీఎం రేవంత్ రెడ్డి వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ పెంచాలని,చేయూత పెన్షన్ దారులకు 4000 రూపాయలు పెంచాలని ప్రధాన డిమాండ్తో పాలేరు నియోజకవర్గం స్థాయి పెన్షన్ దారులు మహాగర్జన నేలకొండపల్లి మండల కేంద్రంలో ఈనెల 30న జరగబోతుందని వెల్లడించారు.కావున పాలేరు నియోజకవర్గంలోని ఎంఎస్పి,ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ నాయకులు కష్టపడి పనిచేసి పెన్షన్ దార్ల మహా గర్జన సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా నాయకులు పొట్టపెంజర బాలస్వామి,తోళ్ళ వెంకన్న, మండల ఇన్చార్జి తోళ్ల సురేష్, ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు మాదాసు వెంకన్న, విహెచ్పిఎస్ మండల ఇన్చార్జి కట్టెకోల వెంకటేశ్వర్లు గౌడ్,బండి కరుణాకర్,రాజు తదితరులు పాల్గొన్నారు.



## పొంగి పొర్లుతున్న బుగ్గవాగు

**-రెండు జిల్లాలకు రాకపోకలు బంద్**

**కామేపల్లిసూర్య మేజర్ న్యూస్**





మండలంలోని బండిపాడు సమీపం లో ఉన్న బుగ్గ వాగు పొంగి పొర్లుతు ఒడటంతో ఖమ్మం - మహబూబాద్ జిల్లాకు గురువారం రాకపోకలు నిలిచి పోయాయి.బుధవారం రాత్రి గురువారం ఉదయం ఉరుములు మెరుపులతో భారీ వర్షాలు కురిశాయి దీంతో లో లెవెల్ బ్రిడ్జి పై నుండి వరద ప్రవహిస్తూ ఉండటంతో ప్రయాణికులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరద పరిస్థితిని ఖమ్మం జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత. డి ఎల్ పి ఓ టి రాంబాబు. ఎంపీడీవో జి రవీందర్.మండల పంచాయతీ అధికారి పి ప్రభాకర్ రెడ్డి ఇంటిలిజెంట్స్ ఎస్సై రహీం. ఆంజనేయులు. పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్. పర్యవేక్షించారు.ఏలాంటి ప్రమాదాలు జరగకుండా ఎస్సై సాయికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఈ రహదారికి ఇరువైపులా ట్రాక్టర్లు అడ్డు పెట్టారు.పోలీసులు, రెవిన్యూ, గ్రామపంచాయతీ సిబ్బ ంది బుగ్గ వాగు వద్ద కాపలాగా ఉన్నారు.తహసీల్దార్ సుధాకర్, కారేపల్లి సిఐ తిరుపతిరెడ్డి.బుగ్గ వాగు దగ్గరకు వెళ్లి పరిస్థితిని సమీక్షించారు.

## కామేపల్లి లో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

**- ఉత్సాహంగా ఉట్లు కొట్టిన యువతీ యువకులు**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**





కామేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో శనివారం కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. కామేపల్లి లోని సద్గురు మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.ఈ సందర్భంగా మందిరంలో రుక్మిణి సహిత రాధాకృష్ణుల ఉత్సవమూర్తులకు విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారు అనంతరం కళ్యాణాన్ని అత్యంత వైభవంగా కన్నుల పండుగ నిర్వహించారు రాధాకృష్ణ కళ్యాణాన్ని విశిష్టతలు వేద మంత్ర పండితులు తుంగతుర్తి సాయి రామకృష్ణ వివరించారు. పలు గ్రామాల్లో యువతీ యువకులు ఉత్సాహంగా కుట్లు కొట్టారు ఉట్లు కొట్టారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గొట్టుపర్తి శివాజీ ఉష అర్చకులు నరసింహ శర్మ, నాగభూషణరావు, కేశగాని నాగయ్య ,శ్రీనివాస్, సైదులు, మనోజ్ ,బ్రహ్మం ,మోసం కృష్ణమూర్తి, రమేష్, నాగేష్, సందీప్ వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి మాజీ ఎమ్మెల్యే చంద్రావతి

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలను గాలిలోకి వదిలేసిందని బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రమతి ఆరోపించారు. శుక్రవారం అర్ధరాత్రి కురిసిన తుఫాను వర్షం వల్ల మండలంలోని పలు గ్రామాలు నీటిమయమయ్యాయి. విషయం తెలుసుకున్న చంద్రవతి మండలంలో పర్యటించి మునిగిన పంట పొలాలను ఆమె పరిశీలించారు. పల్లిపాడు నుండి భద్రాచలం వెళ్లే రహదారిపై పగిడేరు వాగు పొంగిపొర్లడంతో రాకపోకలు నిలిచిపోయాయి. కొనిజర్ల తాసిల్దార్ నారపోగు అరుణ, వైద్య సిబ్బంది, ఇతర సిబ్బందితో కలిసి పగిడేరు వాగు పరిస్థితిని అడిగి తెలుసుకున్నా ఆమె స్థానిక సమస్యల పరిష్కారం కోసం పలు సూచన చేశారు. స్థానిక ప్రజానీకంతో ఆమె మాట్లాడుతూ పగిడేరుపై బ్రిడ్జి లేక ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవట్లేదని నిలదీశారు.పల్లిపాడు నుంచి భద్రాద్రి కొత్తగూడెం వైపు వందలాది వాహనాలు తిరుగుతాయని పగిడేరు వరద ప్రభావం వల్ల గంటల తరబడి రాకపోకలు నిలిచిపోవడం వల్ల హాస్పటల్ కి వెళ్లే గర్భిణీ స్త్రీలు, రోగులు ప్రయాణికులు,ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ప్రభుత్వం స్పందించి బ్రిడ్జిని నిర్మించాలని ఆమె డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఎన్నో వాగ్దానాలు,హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా విస్మరించారని,ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తానని కేవలం అవి 60 శాతం మాత్రమే రుణమాఫీ చేసి మిగిలిన వారిని గాలికి వదిలేసారని మండిపడ్డారు. రెండు లక్షల పైబడి అప్పు ఉన్నవారు పై మొత్తాన్ని చెల్లించి రెండు లక్షల ఉండేవిధంగా చూసుకోవాలని వారికి కూడా రుణమాఫీ చేస్తానని చేయకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బంగాళాఖాతం పెరిగిన అల్పపీడనం వల్ల తుఫానుగా వచ్చి పంటపొలాలు పూర్తిగా ముంచేసిందని ప్రభుత్వం స్పందించి వెంటనే నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని ఆమె డిమాండ్ చేశారు.వర్షాకాల సీజన్లో గ్రామాలలో శానిటేషన్ కార్యక్రమంలో ఎప్పటికప్పుడు చేయాలని రోగాలు ప్రబాలకుండా తగు చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు పలు సూచన చేశారు. సీజన్లో డెంగ్యూ మలేరియా లాంటి రోగాలు సోకకుండా గ్రామాలలో మెడికల్ క్యాంపు పెట్టి పరీక్షలు చేసి మందు బిల్లులు అందించాలని ఆమె కోరారు. ఆమె వెంట రైతు భరోసా మండల కన్వీనర్ కిల్లరు మాధవరావు, దామ కోటేశ్వరరావు,తాటిపెల్లి సుధీర్, రైతులు ఉన్నారు.

# అర్హులకే ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలి...

## -పాలేరు డివిజన్ సీపీఎం కార్యదర్శి బండి రమేష్

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్ పాలేరు డివిజన్ లో అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇళు ఇవ్వాలని పాలేరు డివిజన్ సీపీఎం కార్యదర్శి బండి రమేష్ అన్నారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవనంలో మండలంలోని ఆయా గ్రామాల శాఖ కార్యదర్శులు,మండల కమిటీ సభ్యులతో విస్తృత స్థాయి సమావేశం పార్టీ మండల నాయకులు పాపిట్ల సత్యనారాయణ అధ్యక్షతన శనివారం నిర్వహించారు.ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడు తూ...కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల ఎంపికల్లో ఎన్నో అవకతవకలు జరిగాయని,చాలా గ్రామాల్లో అనర్హులకు,కాంగ్రెస్ కార్యకర్తలకే ఇళ్ళు కేటాయించారని అర్హులకు ఇళ్ళు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మంత్రి పొంగిలేటి జోక్యం చేసుకొని అర్హులకే ఇందిరమ్మ ఇళ్ళు, ఇతరత్రా సంక్షేమ పథకాలు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.పాలేరు నియోజకవర్గంలో రేషన్ కార్డులు,పెన్షన్లు స్థానిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గుదిమళ్ళ,తెల్దారుపల్లి, పొన్నెకల్లు, పోలేపల్లి, ఎం.వెంకటాయపాలెం తదితర గ్రామాల్లో సైడ్ డ్రైన్లు,వీధి దీపాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ...రూరల్ మండలంలో రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు అవసరమైన మేరకు యూరియాను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ




సెప్టెంబర్ ఒకటవ తేదీన జలగం నగర్ లోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని మండల ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్,షేక్ బషీరుద్దీన్,మండల నాయకుల పొన్నెకంటి సంగయ్య, నందిగామ కృష్ణ, తోట పెద్ద వెంకటరెడ్డి,వడ్లమూడి నాగేశ్వరరావు,ప్రతాపనేని వెంకటేశ్వ ర్లు,చావా నాగేశ్వరరావు,పొన్నం వెంకటరమణ ,పెండ్యాల నాగేశ్వర రావు,దొడ్డ వెంకటప్పయ్య,ఏపూరి వర కుమార్, చామ కూరి రవీందర్, నంబూరి నారాయణరావు,రేగళ్ల రాములు ,మందడి కృష్ణారెడ్డి, మడిపల్లి వెంకన్న,కొండం కరుణాకర్, జక్కంపూడి కృష్ణ ,ధని యా కుల రామయ్య, దండగల రాంబాబు,దుండిగల నాగయ్య,ఏర్పుల శ్రీనివాసరావు,పగిడిపల్లి వెంకటరావు,ఉపేందర్ మల్లెబోయిన రాజశేఖర్, నాగయ్య కొప్పుల ఉపేందర్,కార్తీక్,గోగుల నాగరాజు,ఉపేందర్ పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో సందడిగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

-శోభాయమానంగా అలంకరించిన బృందావనం.

-ఉట్టి కొట్టి సంబరాలని ఉర్రూతలూగించిన స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు.

-చిన్ని కృష్ణుడు,రాధా,గోపికల వేషధారణలో మురిసిపోయిన చిన్నారులు.












**ఖమ్మం (సూర్య బ్యూరో):**
స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఆనంద ఉత్సవాలతో నిర్వహించారు. పాఠశాలలో శోభాయమానంగా బృందావనం సెట్టింగ్ ను తీర్చిదిద్దారు. ఈ బృందావనంలో చిన్ని కృష్ణుడు చేష్టలు, రాధాగోపికల నృత్యాలు, పాలకడవలతో గోపికల అల్లరి తదితర సన్నివేశాలు అందరిని అలరించాయి. పాఠశాల విద్యార్థులు కృష్ణుడి వేషధారణలతో మురిసిపోయారు. పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉట్టికొట్టే వేడుకలను హుషారుగా,ఉత్సాహంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడి వేషధారణలో ఉన్న చిన్నారులు ఉట్టి కొట్టే సన్నివేశంలో పాల్గొన్నప్పుడు రాధా గోపికల వేషధారణలో ఉన్న చిన్నారులు శ్రీకృష్ణుడిపై రంగు నీళ్లు చల్లే సన్నివేశం మధురానుభూతిని కలిగించింది. పాఠశాలను చిన్ని కృష్ణుల పాదముద్రలతో, రంగురంగుల ముగ్గులతో అందంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ శ్రీకృష్ణుడు బోధనలు తెలిపిన భగవద్గీత ద్వారా సమాజ తీరు తెన్నులను, మన జీవన విధానాన్ని మార్చుకునే పద్ధతులను తెలియజేసిందని తెలిపారు. శ్రీకృష్ణుడు పురాణ కాలంలో నిర్వహించిన పద్ధతులు నేటి సమాజాన్ని సంపూర్ణంగా మార్చివేసే విధంగా ఉన్నాయన్నారు.ప్రతి గృహంలో చిన్ని కృష్ణుడి పద్ధతులలో చిన్నారులు చేసే అల్లరి పనులను చూసి తల్లిదండ్రులు మురిసిపోవడం సహజంగా జరుగుతూనే ఉందన్నారు. విద్యార్థులకు ఆధ్యాత్మిక విషయాలతో పాటు చదువులలో ఉత్తమంగా రాణించేలా తమ పాఠశాలలో ప్రత్యేక ప్రణాళికతో కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.











# మున్నేరు వరద నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి.....

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-ఎగువ నుండి వచ్చే వరదను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలి
-ముంపుకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాల ఏర్పాటు
-అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్ లో 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్లు
-ఖమ్మం నగరం, రూరల్ మండలం పెద్దతండా మున్నేరు పరివాహక ప్రాంతాలను పర్యటించి ఎగువ నుంచి ప్రవహించే వరద ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్





ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:
ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. మున్నేర నది పరివాహక ప్రాంతాల ముందస్తు జాగ్రత్తల కోసం శనివారం ఖమ్మం నగరంలోని కాల్వొడ్డు, మున్నేరు ఘూట్, గణేష్ నిమర్జన ఘూట్, మంచికంటినగర్, బొక్కలగడ్డ, ఖమ్మం రూరల్ మండలంలోని జలగంనగర్, కేబీఆర్ నగర్, గ్రీన్ కాకతీయనగర్ తదితర ప్రాంతాలలో మున్సిపల్ కమీషన్ అభిషేక్ ఆగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ పర్యటించారు. మున్నేరు బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నీటి క్రమమట్టం లెవల్ లను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్నేరు పరిసర ప్రాంతాలు బొక్కలగడ్డ, మంచికంటి నగర్ ఇంటింటికి తిరుగుతూ స్థానిక ప్రజలతో కలెక్టర్ ముచ్చటిస్తూ ఎగువ జిల్లాల నుండి మున్నేరు వరద పెరుగుతున్నందున అందరూ జాగ్రత్తగా ఉండాలని, అధికారులకు సహకరించాలని, వరద ఎప్పటికప్పుడు గమనించుకోవాలని సూచించారు. మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్న దృష్ట్యా అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు, అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు సంబంధిత విభాగాలు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పెరుగుతుందని, ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 15 అడుగుల మేర ప్రవహిస్తోందని మరో రెండు అడుగులు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని తెలిపారు. అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉన్నామని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవద్దని కోరారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్, పోలీస్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. వరద పెరిగే అవకాశం ఉన్నందున మున్నేరు నది, బ్రిడ్జిల పైకి ప్రజలు అనవసరంగా రావద్దని సూచించారు. వరద ఉన్న నేపథ్యంలో నీటి వనరులు తెగిపోకుండా ఇరిగేషన్ అధికారులకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉధృతంగా ప్రవహించే వాగులు చెరువుల సమీపంలోని రోడ్లు, వంతెనలపై రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని, దీనికి సంబంధించి తహసీల్దార్లు, ఎంపిడిఓలు, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థితులను సైతం తట్టుకునేలా అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం రూరల్, అర్బన్ తహసీల్దార్లు రాంప్రసాద్, సైదులు, మున్సిపల్, పోలీస్, ఇరిగేషన్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వు

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....





పేదల కష్టాలు తీర్చడమే ప్రజా ప్రతినిధి నిజమైన ధర్మమని నమ్మే తెలంగాణ రెవెన్యూ గృహనిర్మాణం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆ స్ఫూర్తిని మరోసారి ఆచరణలో చూపించారుపాలేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కూసుమంచి నందు శనివారం క్యాంపు కార్యాలయం ఇంచార్జి బీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా కూసుమంచి మండల పరిధిలోని 90 మంది లబ్ధిదారులకు రూ 30లక్షల 29000 విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం పంపిణీ చేశారు సీఎంఆర్ఎఫ్ సహాయం అందుకున్న లబ్ధిదారుల కళ్లల్లో చిరునవ్వు స్పష్టంగా కనిపిస్తుంది ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమకు ప్రభుత్వం అండగా నిలిచిందని వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయం ఇంచార్జి బీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి సీ డీ సీ చైర్మన్ యర్రబోలు సూర్యనారాయణ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలుఅభిమానులు మంత్రి పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ రామకృష్ణ విద్యాలయంలో కృష్ణాష్టమి వేడుకలు

ఖమ్మం (సూర్య బ్యూరో):





శ్రీ రామకృష్ణ విద్యాలయంలో దేవాకి వాసుదేవరావు అధ్యక్షతన కృష్ణాష్టమి వేడుకలు ఎంతో ఉత్సాహంగా , భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి . విద్యార్థులు ఉట్టి కొట్టడం , కోలాటం నృత్యాలు ప్రదర్శించడం ద్వారా కార్యక్రమాన్ని మరింత రంజింపజేశారు . ఆచార్యులూ కోలాటంలో భాగస్వాములై విద్యార్థులను ఉత్సాహపరిచారు . చివరగా ప్రసాద వితరణ అనంతరం కార్యక్రమం విజయవంతంగా ముగిసింది . ఈ సందర్భంగా విద్యార్థులు కృష్ణ %- % రాధా వేషధారణలో హాజరయ్యారు . ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు , పోషకులు , ఆచార్యులు పాల్గొన్నారు .

# ముస్లిం మైనారిటీల ఐక్యతకు నిదర్శమే ఆర్.పి.వి..

-100 కమిటీల స్పూర్తితో ఖమ్మం కార్పొరేషన్ లో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ప్రవేశం..
-ఖమ్మం నగరంలో ఆర్పి వి నూతన కమిటీల అరంగేట్రంతో నేతల్లో ఫుల్ జోష్..
-నూతన కమిటీ నేతలకు ఆర్పివి సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ ఘన సత్కారం..

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:
ముస్లిం మైనారిటీల ఐక్యతకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ కార్యక్రమాలే నిదర్శమని ఆ సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు.. ఖమ్మం జిల్లాతో పాటు సమీప జిల్లాలైన సూర్యాపేట మహబూబాబాద్ జిల్లాలలో 100 కమిటీలను దిగ్విజయంగా పూర్తి చేసుకొని ఖమ్మం కార్పొరేషన్లో అడుగుపెట్టడం శుభపరిణామని ఆయన ఉద్ఘాటించారు.. తమ సంస్థ కార్యక్రమాల అంశంలో ఖమ్మం కార్పొరేషన్ లో కూడా సంస్థ కార్యక్రమాలను వేగవంతం చేయడంలో భాగంగా నూతన కమిటీలను నియమించేందుకు సన్నాహాలు చేశామని ఆయన అన్నారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ముస్లిం మైనార్టీల ఆదరాభిమానాలు ఆప్యాయత అనురాగాలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. 100 కమిటీల స్పూర్తితో ఖమ్మం కార్పొరేషన్ లో రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ కార్యక్రమాల కార్యచరణ ప్రవేశం జరిగిందని వెల్లడించారు. ఖమ్మం నగరంలో ఆర్పి వి నూతన కమిటీల అరంగేట్రంతో నేతల్లో ఫుల్ జోష్ హర్షించదగ్గ అంశమని తెలిపారు..

ఖమ్మం నగరంలోని మోమినాన్ ప్రాంతంలో నూతన కమిటీ నియామకం.

అధ్యక్ష, కార్యదర్శులుగా షేక్ నూరుల్ హక్ (అడ్వకేట్), మహమ్మద్ పాషా, గౌరవ సలహా దారులుగా హాఫీస్ జాకివునల్లాహ్, సయ్యద్ ఇస్మాయిల్ ల నియామకం.. అధ్యక్ష, కార్యదర్శులుగా షేక్ నూరుల్ హక్ (అడ్వకేట్), మహమ్మద్ పాషా, గౌరవ సలహా దారులుగా హాఫీస్ జాకివునల్లాహ్, సయ్యద్ ఇస్మాయిల్, సహాయ కార్యదర్శిగా సయ్యద్ అబ్దుల్ హలీం, కార్యవర్గ సభ్యులుగా షేక్ ఖాదర్ బాషా మహమ్మద్.



జుబేర్ మహమ్మద్ ఫరీద్, మహమ్మద్ ఖలీద్ ఇమ్రాన్, సయ్యద్ వసి, మహమ్మద్ ఆసిఫ్ ఖాన్, మహమ్మద్ తఖీ, సయ్యద్ యాకుబ్, సయ్యద్ సలీం,సయ్యద్ అశ్వాక్, సోషల్ మీడియా ఇన్చార్జిగా అబ్దుల్ అహద్ (జర్నలిస్ట్) లను జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ నియమించారు.
అనంతరం నూతన కమిటీ నేతలకు ఆయన ఘనంగా సత్కారించారు..అనంతరం నూతన కమిటి నేతలకు , సభ్యులకు సీనియర్ నాయకులు ఖలీల్ అహ్మద్ (విశ్రాంత ఉపాధ్యాయులు), నిజాం పేట ముస్లిం మైనార్టీ నాయకులు డాక్టర్ ఖైసర్, అహ్మద్ పాషా, పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ నజీరుద్దీన్, పాండురంగాపురం మస్జిద్ – ఎ – ఖుబా మాజీ సదర్ మహమ్మద్, రెహమాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన రేషన్ కార్డు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ





పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు

**ఆళ్లపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** ఆళ్లపల్లి మండల కేంద్రంలోని శనివారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా రూ 35 లక్షల వ్యయంతో పలు గ్రామాలలో నిర్మించిన పలు సిసి రోడ్లను ప్రారంభించారు. తదనంతరం రైతు వేదికలో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన పది సంవత్సరాలలో గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు. ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమని రాష్ట్రవ్యాప్తంగా పేదలు ఆకలితో ఉండకూడదని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. మండలంలోని నూతన రేషన్ కార్డులకు 549మంది కొత్తగా లబ్ది పొందారని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సారధ్యంలో రేషన్ కార్డు లేని వారికి కొత్తగా పేర్లను చేర్చారు. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను 19 మంది లబ్ధిదారులకు గాను 192204 రూ విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 6 లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా ఇంటి పనులు పూర్తి చేసుకోవాలని నాలుగు విడతలుగా మీ అకౌంట్లో డబ్బు మంజూరు అవుతాయని దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయనటువంటి గొప్ప సాహసోపేత నిర్ణయం రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారుడికి ఆరు కిలోల సన్న బియ్యం పథకం అమోఘమైనదని తెలియపరుస్తూ మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, మహిళలను ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లడం కోసం వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ రామనాథం, తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ ప్రసాదరావు, వ్యవసాయ శాఖ అధికారి ఏవో అనిల్ కుమార్, ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర, విద్య శాఖ ఎంఈఓ కొమరం శాంతారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామ నరసయ్య, పడిగ సమ్మయ్య, కో ప్రచార కమిటీ అధ్యక్షుడు వాసం శ్రీకాంత్, యూత్ అధ్యక్షులు వాసం శ్రీనాథ్, ఉల్లోజు భరత్, మాజీ ఎంపీపీ పెండకట్ల పాపారావు, సీనియర్ నాయకులు అతహర్,సుతారి కృష్ణ,కాంతు,పాయం సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మాజీ సర్పంచ్ గలిగే సమ్మక్క, సునీత, పర్వీన్, ఉప సర్పంచ్ కుర్రకమల,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలో కృష్ణాష్టమి వేడుకలు

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** కృష్ణాష్టమి వేడుకలు ఇల్లందు పట్టణంలోని వాడవాడల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులను కృష్ణుడి రూపంలో అలంకరించి వేడుకలు జరుపుకున్నారు. అదేవిధంగా అనేక చోట్ల ఉట్లను కూడా కొట్టారు. ఈ కార్యక్రమంలో యువత ఉత్సాహంగా పాల్గొని ఉత్రూత లోగించారు. అదేవిధంగాఅంగన్వాడి కేంద్రాల్లో, ప్రైవేటు పాఠశాలలలో విద్యార్థిని విద్యార్థులకు శ్రీకృష్ణ, గోపిక అలంకరణల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. తమ పిల్లల




అలంకరణలను చూసి తల్లిదండ్రులు ఎంతగానో మురిసిపోయారు.

# అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి





జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్) –** అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం చంద్రుగొండ మండలం బెండాలంపాడు గ్రామంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పోలీసు అధికారి రోహిత్ రాజు, అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలసి సంబంధిత శాఖల అధికారులతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈనెల 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చంద్రుగొండ మండలంలోని బెండాలపాడు గ్రామంలో పర్యటించి, ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా సాగేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సభాస్థల నిర్మాణం, వేదిక రూపకల్పన, అతిథుల కూర్చునే సదుపాయాలు, పార్కింగ్ ఏర్పాట్లు, రవాణా, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ సరఫరా, వైద్య శిబిరం, అగ్నిమాపక సిబ్బంది, భద్రతా చర్యలు వంటి అంశాలను నిర్దేశిత సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖ ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఉన్నత ప్రమాణాలతో ఉండాలని, ఎక్కడా చిన్నపాటి లోపం చోటుచేసుకోకుండా శాఖల అధికారి స్థాయి నుండి ఫీల్డ్ స్థాయి సిబ్బంది వరకు జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ, విద్యుత్ సరఫరా, తాగునీటి సదుపాయాలు నిరంతరంగా ఉండేలా చూడాలని సూచించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంలో సమగ్ర భద్రతా చర్యలు చేపడతామని, హెలిప్యాడ్ ప్రదేశంలో ముఖ్యమంత్రి కాన్వాయ్ మినహాయించి వేరే వాహనాలకు అనుమతి ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ప్రతి విభాగం అధికారులు తమ తమ బాధ్యతలను సమయానికి పూర్తి చేసి, సమన్వయంతో పనిచేస్తే పర్యటనలో ఎటువంటి ఆటంకం కలగదని సూచించారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. బెండాలపాడు గ్రామంలో జరిగే సభాస్థలి, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు శ్రద్ధ వహించాలని కోరారు. నంతరం కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే కలిసి బెండాలపాడు, చంద్రుగొండ, దామరచర్ల, మద్దుకూరు గ్రామాలలోని సభాస్థలి, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారుల కు అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల జన్మదిన వేడుకలు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో శనివారం జరిగిన వేడుకలకు కొత్తగూడెం నియోజకవర్గంలోని పాల్వంచ, సుజాతనగర్,చుంచుపల్లి,లక్ష్మీదేవి పల్లి మండలాలు కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలకు చెందిన వందలాదిమంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు ప్రజలు హాజరై కొత్వాల కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను పూలమాలలతో బొకేలతో శాలువాలతో ముంచెత్తారు.

# గణేష్ విగ్రహాల ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి

టేకులపల్లి సిఐ సత్యనారాయణ




**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** ఆళ్లపల్లి మండల కేంద్రంతోపాటు మర్కోడు, అనంతోగు గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవ కమిటీలు విగ్రహాల ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని టేకులపల్లి సిఐ సత్యనారాయణ, స్థానిక ఎస్సై సోమేశ్వర్ అన్నారు. ఈ మేరకు శనివారం పోలీస్ స్టేషన్ కార్యాలయం ఉత్సవ కమిటీ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వరసిద్ధి వినాయక చవితి నవరాత్రులు పూజలు జరిగే ముందు విగ్రహ ఉత్సవ కమిటీ యూత్ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శ్రీనివాస్, స్థానిక పెద్దలు మండపాల నిర్వాహకులు వజ్రం, గౌరిశెట్టి శ్రీనివాసరావు, అబ్బు నాగేశ్వరరావు, సంక ప్రభాకర్, నరెడ్ల వెంకన్న, రామకృష్ణ, తులం నాగరాజు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల నిర్వాహకులతో పోలీసుల సమావేశం




**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండలంలో గణేష్ మండపాల నిర్వాహకులతో సర్కిల్ అధికారి బత్తుల సత్యనారాయణ, ఎస్సై రాజేందర్ ఆధ్వర్యంలో శనివారం పోలీసులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు గణేష్ మండప నిర్వాహకులతో మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా మండల కేంద్రంలో గణేష్ మండప నిర్వాహకులు తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని నిర్వాహకులకు తెలిపారు. ట్రాఫిక్ కు ఇబ్బందులు లేకుండా, ఏలాంటి ఆవంచనియ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. ఎట్టి పరిస్థితిలోనూ లౌడ్స్ స్పీకర్స్ (డి జె) వాడకూడదని సూచించారు. నిమజ్జనానికి సంబంధించిన వాహనాల వివరాలను తెలియజేయాలని అన్నారు. శాంతియుత వాతావరణం లో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని పోలీసు అధికారులు నిర్వాహకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండపాల కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణుని వేషధారణలో చిన్నారులు




**అల్లపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో మహిళలు తమ ఇంటి లోగిలలో శ్రీకృష్ణ పాదముద్రలు తమ ఇంటిలోకి వచ్చేలా రంగవల్లులను తీర్చిదిద్ది శ్రీకృష్ణ భగవానునికి స్వాగతం పలికారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు శ్రీకృష్ణుడు, రాధా గోపిక వేషధారణలో చిన్నారులను అలంకరించి మురిసిపోయారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు





**చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్)–** అశ్వారావుపేట నియోజకవర్గంలోని ఎర్రగుంట మండలం, జానకిపురం శ్రీకృష్ణ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకోదండ రామాలయంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు నాగా సీతారాములును, వల్లపు. యాకయ్యను శాలువాతో సన్మానించి సత్కరించారు. కృష్ణాష్టమి సందర్భముగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుడికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర యువజన సెక్రెటరీ వల్లపు యాకయ్య యాదవ్, జిల్లా సెక్రటరీ కుక్కల సాంబయ్య యాదవ్, పాల్వంచ టౌన్ సెక్రెటరీ మారుతి శ్రీనివాస్ యాదవ్,యాదవసంఘ నాయకులు అమడగానీ జయ ప్రకాష్, బొబ్బల వెంకట్ యాదవ్ జల్లారపు సాయిచందు, చంటి, కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

### భక్తులతో పోవుటెత్తిన దేవాలయాలు

### ఉట్టి కోటేందుకు ఉత్సాహం చూపిన యువతి యువకులు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)–** కృష్ణాష్టమి సందర్భంగా శనివారం మండలంలోని పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.శ్రీకృష్ణుడి పుట్టినరోజు సందర్భంగా ఆలయాల్లో అర్చకులు భక్తులతో ప్రత్యేక పూజలు చేయించారు.కాకర్ల గ్రామంలో స్వయంభుగా వెలసిన రుక్మిణి సహిత సంతాన వేణుగోపాలస్వామి ఆలయం,పాపకొల్లు ఉమాసోమలింగేశ్వర ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.పలు గ్రామాల్లోని దేవాలయాల ప్రాంగణాల్లో,గ్రామ కూడళ్లలో శ్రీకృష్ణుడికి ఎంతో ప్రీతికరమైన ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో నిర్వాహకులు ఉట్టి కొట్టిన వారికి బహుమతులను ప్రధానం చేస్తామని ప్రకటించడంతో గ్రామాల్లోని చిన్న పెద్ద యువతీ యువకులు ఉట్టి కొట్టేందుకు ఉత్సాహం చూపించారు.

# దుబ్బ రాజా తీరు మార్చుకో

### మాజీ ఎంపిపి గొంది ముయ్యన్న హెచ్చరిక



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్) –** గిరిజన అభ్యుదయ సేవా సంఘం అధ్యక్షుడి పేరిట ఊసరవెల్లి రాజకీయాలు చేస్తున్న దుబ్బరాజు తన తీరు మార్చుకోవాలని లేదంటే గిరిజన సమాజం తగిన గుణపాఠం చెబుతుందని మాజీ ఎంపీపీ, ఆదివాసి సీనియర్ నాయకులు గొంది ముయ్యన్న హెచ్చరించారు. శనివారం చర్లలో బీరబోయిన శేఖర్ అధ్యక్షతన జరిగిన గోండ్వానా సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గిరిజన అభ్యుదయ సేవా సంఘం అధ్యక్షుడిగా చెప్పుకుంటున్న సదరు వ్యక్తి ఎన్నడైన ఆదివాసి ఉద్యమం నిర్వహించాడా అని ప్రశ్నించారు. దుబ్బ రాజు ఊసరవెల్లి లాగా వివిధ పార్టీలు మారుకుంటూ ఆర్థిక స్వలాభం కొరకు గిరిజన అభ్యుదయ సేవా సంఘం పెట్టుకొని సదరు సంఘం ముసుగులో అనే దౌర్జన్యాలకు దిగుతున్నాడని ఆరోపించారు. రెండు దశాబ్దాల ఉద్యమ చరిత్ర కలిగి ఉన్న గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్రంలోని 9 ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ పాయం సత్యనారాయణ పై తప్పుడు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. సోందే వీరయ్య నాయకత్వంలో పాయం సత్యనారాయణ జీవో నెంబర్ 3 పై న్యాయ పోరాటం చేశారని గుర్తు చేశారు. ఒక మాజీ ప్రజాప్రతినిధిపై అలుపెరుగని పోరాటం చేసి అతడి భోగస్ సర్టిఫికెట్ రద్దు చేయించిన ఘనత పాయం దేనని గుర్తు చేశారు. కుదునూరు, దేవరాపల్లి పోడు భూముల విషయంలో పోరాటం చేయడమే కాకుండా సి కత్తిగూడెం ఆదివాసీలకు కోరెగడ్డ లంక భూములు దక్కేలా న్యాయపోరాటం చేశారని వెల్లడించారు.నిరంతరం 1/59, 1/70, పెస అటవీ హక్కుల గుర్తింపు పార్లమెంటు చట్టాల అమలు కొరకు ఉద్యమం చేసిన ఘనత పాయం సత్యనారాయణ దేనిని వెల్లడించారు. గిరిజన నాయకుడినని చెప్పుకుంటున్న దుబ్బ రాజు ప్రభుత్వ భూములను ఇప్పిస్తానని, ఇంటి స్థలాలు ఇప్పిస్తానని అమాయక ఆదివాసి యువకులను వెనక పెట్టుకొని ఐదు వేల రూపాయలు వసూలు చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. అసలు అతడికి ఆదివాసి చట్టాలపై అవగాహన ఉందా అని నిలదీశారు. ఆదివాసీల కోసం అతడు చేసిన కృషి ఏమిటో తెలపాలని డిమాండ్ చేశారు. ఇసుక ర్యాంపులలో ఆదివాసీల మధ్య పెట్టిన చిచ్చును కప్పిపుచ్చుకునేందుకు ఇతరులపై అబాండాలు మోపటం తగదన్నారు. రాజకీయ అవకాశాల కొరకు టిడిపి, కాంగ్రెస్, సిపిఐ, బిజెపి పార్టీల చుట్టూ తిరిగింది నిజం కాదా అని ప్రశ్నించారు. దుబ్బ రాజు గురించి మండలంలో ప్రతి ఒక్కరికి తెలుసునని, చేతనైతే గిరిజన హక్కుల కొరకు పోరాటం చేయాలే కానీ ఉద్యమ చరిత్ర కలిగిన సత్యనారాయణ వంటి నాయకుల పై తప్పుడు ఆరోపణలు చేస్తే ఆదివాసి సమాజం తిరుగుబాటు చేస్తుందని హెచ్చరించారు. చీమలపాడు మహిళా సొసైటీ ఇసుక ర్యాంపులో హైకోర్టు కేసు దాక వెళ్లి రాజకీయాలు చేసింది నువ్వు కాదా అని నిలదీశారు. చర్ల గ్రామపంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ లో ఒక షాపులో గిరిజనేతరుడికి కొమ్ముకాసి నిలబడింది అతడేనని అన్నారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా నీతులు చెప్పే ఆదివాసీ సమాజం నమ్మదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు గొంది లీలా ప్రసాద్, ఆదివాసి విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఇర్ప ప్రకాష్, గోండ్వానా సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్, ఆదివాసి నాయకులు ఇర్ప రామకృష్ణ, అరుణ్ కుమార్, గుండి ఇంద్ర పాల్గొన్నారు.

# భారీ వర్షంతో పొంగుతున్న వాగులు..




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండలాల్లో శుక్రవారం రాత్రి కుండపోతగా వర్షం కురిసింది. దీనితో వాగులు, వర్రెలు పొంగి ప్రవహిస్తున్నాయి. పలు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. చెరువులు నిండుకొని అలుగులు పడ్డాయి. టేకులపల్లి మండలంలో పెద్దవాగు, రాళ్లవాగు, ముర్రేడు వాగు, తెల్లవాగు, తదితర వాగులు పొంగి ప్రవహించాయి. టేకులపల్లి, తావుర్యతండా గ్రామాల మధ్య, పాతతాండా, రాంపురం గ్రామాల మధ్య, తుర్పుగూడెం, స్టేషన్ బేతంపూడి గ్రామాల మధ్య వాగుల ఉధృతితో రాకపోలు నిలిచాయి. రాత్రంతా కుండపోతగా కురియడంతో ఎలాంటి ప్రమాదాలు జరగలేదు. పరికలవాగు చెరువు, తెల్లవాగు చెరువు, సాయమ్మ చెరువు, బేతంపూడి ప్రాజెక్ట్, మంచి నీళ్ల చెరువులు నిండుకున్నాయి. మంచినీళ్ల చెరువు వద్ద అలుగు ప్రవాహంతో చెరువులోని చేపలు పోతుంటే బేతంపూడి గ్రామస్తులు అలుగువద్ద వలలతో చేపలను వేటాడారు. ఈ ఏడాదిలో కురిసిన వర్షాల్లో ఇదే అతి పెద్ద వర్షమని రైతులంటున్నారు.

## రైతులకు సరిపడా యూరియాను అందించాలి

### పట్టా బుక్కు లేకుంటే ఆధార్ ద్వారా కూడా అందించాలి

### సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న



**కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలో వివిధ పంటలు సాగు చేస్తున్న రైతులందరికీ తగిన స్థాయిలో యూరియా అందించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని అశ్వాపురం గ్రామంలో పార్టీ మండల కమిటీ సమావేశం కొమరం మల్లక్క అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడారు. ప్రభుత్వం వ్యవసాయ సీజన్ ప్రారంభంలోనే యూరియా మీద దృష్టి పెట్టినట్లయితే ఇంత పరిస్థితి ఉండేది కాదని రైతుల పక్షాన ఉండటంలో ప్రభుత్వం వైఫల్యం చెందుతుందని వారు విమర్శించారు. ఒక్కో రైతు నాలుగైదు రోజుల తరబడి ఎదురు చూడటం ద్వారా నరకయాతనకు గురవుతున్నారని వారన్నారు. తక్షణమే రైతులకు యూరియా పంపిణీలో ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే యూరియా పంపిణీ విషయంలో పట్టాదార్ పాస్ పుస్తకలు లేని భూములు సాగు చేస్తున్న రైతులకు కూడా ఆధార్ కార్డు నిబంధన అమలు చేయాలని, మండలంలో చాలా మంది రైతులకు పట్టాలు లేవని గిరిజనులలో కూడా కొంతమందిలో భూమి పట్టాల సమస్య ఉందని పట్టాలు లేనివారికి ఆధార్ కార్డు ద్వారా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. యూరియాను ప్రభుత్వం తగిన స్థాయిలో అందించకుంటే రైతులను సమీకరించి ప్రభుత్వ కార్యాలయం ముట్టడిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కన్వీనర్ కొమరం కాంతారావు మండల కమిటీ సభ్యులు చర్ప సత్యం, బిలపాటి శంకరయ్య, కనితి రాము, పద్దం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా కవుల, గాయకుల సమ్మేళనం






**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** ప్రజల గొంతుకగా స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తిని అందరికీ దక్కేలా నేటి కవులు కళాకారులు గాయకులు ప్రజలకు అండగా నిలబడాలని సిఐటియు నిర్వహించిన కవి సమ్మేళనంలో పలువురు కవులు, గాయకులు తమ కవితలతో, గానంతో చైతన్యవంతమైన, అభ్యుదయమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సిఐటియు కొత్తగూడెం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంచికంటి భవన్ లో నిర్వహించిన “” స్వాతంత్ర దినోత్సవం-నేటి మన కర్తవ్యం”” అనే అంశంపై గాయకులు ,కవుల సమ్మేళనాన్ని నిర్వహించడం జరిగింది. సమ్మేళనానికి సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా సీనియర్ రచయిత సీరంశెట్టి కాంతారావు, ప్రజా గాయకులు కూరపాటి సమ్మయ్య, తెలుగు గజల్ రచయిత బి రాజేష్, ప్రముఖ రచయిత్రి కళ్యాణి, ప్రముఖ గాయకులు సిద్దెల రవి, కొండ జంపన్న, సుదర్శన్, దూడల బుచ్చయ్య,పాటల రచయిత గాయకులు మహమ్మద్ జలాల్, మల్లెబోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్న కవులు, గాయకులు, కళాకారులు అందరు ఇన్నేళ్ల స్వాతంత్ర్యం లో ప్రజలు, కవులు, కళాకారులు, ఎదుర్కొంటున్న అనేక రకాల రుగ్మతలను ఎదిరిచేలా తమ కళాలు గలాలను వినిపించారు. నేటి భారతదేశంలో అవినీతి ఆకలి అనేక రకాల రుగ్మతల మధ్య కులాలు, మతాలు సంక్షోభాలు మత విద్వేషాలు అనేక అంశాల పట్ల ప్రతి కవి రచయిత గాయకులు అందరూ ప్రజల కొండగా నిలబడేలా రచనలు గానంతో ప్రజా చైతన్యంతో ముందుకు రావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన సిఐటియు బృందానికి నాయకులకు అభినందనలు తెలియజేశారు. సమాజ హితం కోసం పాటుపడే ప్రతి వ్యక్తి ప్రజా చైతన్యంతో కార్మికులు కర్షకుల కోసం కృషి చేసే విధంగా అనేక రచనలు గాయకులు చేయాలని ఈ సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనంలో తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం బుగ్గ వీటి సరళ, సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కె సత్య, ప్రజా సంఘాల నాయకులు కొండ కొండపల్లి , శ్రీధర్ లిక్కి బాలరాజు, నందిపాటి రమేష్, నాగకృష్ణ,సందకూరి లక్ష్మి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ అధికార్ యాత్ర బీహార్ తీర్హుట్ జిల్లా ఇన్చార్జిగా ఖాజా గౌస్ మొయినుద్దీన్

## బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీచేసిన ఏఐసీసీ

## ఏఐసీసీ, టీపీసీసీ నేతలకు కృతజ్ఞతలు తెలిపిన ఖాజా గౌస్ మొయినుద్దీన్




**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) :** గత కొంతకాలంగా దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఓట్ల చోరీ జరిగిందంటూ కాంగ్రెస్ అగ్రనాయకులు, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్రంపై తీవ్ర ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మేరకు త్వరలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఓటర్ అధికార్ యాత్ర కార్యక్రమానికి ఏఐసీసీ పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా బీహార్లో ఓటర్ అధికార్ యాత్రకు సంబంధించి బిహార్లోని తీర్హుట్ జిల్లా ఇన్చార్జిగా తెలంగాణ రాష్ట్రం ఇల్లందు నియోజకవర్గానికి చెందిన ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ గా ఉన్న ఖాజా గౌస్ మొయినుద్దీన్ కు బాధ్యతలు అప్పగిస్తూ ఏఐసీసీ ఉత్తర్వులు జారీచేసింది. ఈ సందర్భంగా ఖాజా గౌస్ మొయినుద్దీన్ మాట్లాడుతూ..కేంద్రం దేశవ్యాప్తంగా ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఇందులో భాగంగానే ఓటర్ అధికార్ యాత్ర నేడు అనగా ఆగస్టు 17నుంచి బీహార్ రాష్ట్రంలో ప్రారంభం కానుందని తెలిపారు. నేటి నుంచి ప్రారంభం అయ్యే ఈ యాత్ర సెప్టెంబర్ 1తో పాట్నాలో భారీ ర్యాలీతో ముగుస్తుందని, ఈ 16రోజుల యాత్రలో రాహుల్ గాంధీ 1300 కిలోమీటర్లు నడవనున్నారని తెలియజేశారు. ఈ యాత్రలో ఇండియా కూటమి నేతలు, పార్టీ కీలక వ్యక్తులు పాల్గొంటారని అన్నారు. దేశవ్యాప్తంగా పారదర్శక ఓటర్ల జాబితా లక్ష్యంగా ఈ ఓటర్ అధికార్ యాత్ర కొనసాగుతుందని ఇంతటి సంకల్పంతో చేపట్టిన ఈ యాత్రలో బీహార్ రాష్ట్రం తీర్హుట్ జిల్లా ఇన్చార్జిగా తనను నియమించినందుకు సంతోషంగా ఉందన్నారు. తనను నమ్మి తనకు ఇంతటి ప్రతిష్టాత్మక యాత్రలో బాధ్యతలు అప్పగించిన ఏఐసీసీకి, టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, ఎంపీ బలరాం నాయక్, మంత్రులు భట్టి, పొంగులేటి, భద్రాద్రి జిల్లా పార్టీ అధ్యక్షులు పొడెం వీరయ్యలకు ప్రత్యేక మాజీ కేంద్రమంత్రి సల్మాన్ ఖుర్షీద్ లకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు ఏఐసీసీ జాతీయ కోఆర్డినేటర్ ఖాజా గౌస్ మొయినుద్దీన్ పేర్కొన్నారు.

# నేడు జిల్లా వెయిట్ లిఫ్టింగ్ నూతన కమిటీ జనరల్ బాడీ మీటింగ్

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్ )-** జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక బాబు క్యాంప్ సిపిఐ పార్టీ ఆఫీస్ (రజబ్ అలీ భవన్) లో ఆదివారం జనరల్ బాడీ మీటింగ్ మరియు నూతన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అసోసియేషన్ సభ్యుల ఎన్నిక నిర్వహించబడునని నిర్వాహకులు తెలిపారు. కావున గత అసోసియేషన్ సభ్యులు,క్రీడాకారులు సకాలంలో హాజరయ్యి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# సీఎం సభ ప్రాంగణాని పరిశీలించిన నాగా సీతారాములు

**చంద్రుగొండ, సూర్య(మేజర్ న్యూస్) -** మండలం బెండాలపాడు గ్రామంలొ ఈ నెల 21 సీఎం రేవంత్ రెడ్డి పర్యటన, బహిరంగ సభ నేపథ్యంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఎస్పీ కోహిత్ రాజు,టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు సభ ప్రాంగణాన్ని, పార్కింగ్ స్థలం ఏర్పాట్లను పరిశీలించారు. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అదికారులు పాల్గొన్నారు.



# 8వ సిపిఆర్ఎంఎస్-ఎన్ఈ ట్రస్ట్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీ ల సమావేశం





**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) -** సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో ఎన్ సిడబల్యూఏ ఉద్యోగులకు సంబంధించిన 4 ట్రస్టీ లకు సంబంధించిన సిపిఆర్ఎంఎస్- ఎన్ఈ 8వ బోర్డ్ ఆఫ్ ట్రస్టీ ,ఆఫీసర్లకు సంబంధించిన సిపిఆర్ఎంఎస్-ఈ 6వ బోర్డ్ ఆఫ్ ట్రస్టీల, బోర్డ్ ఆఫ్ గ్రాట్యుటీ ట్రస్టీ, 9వ ఈడిసిపిఎస్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీల సమావేశాలు శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరాం ముఖ్య అతిథి గా హాజరైయ్యారు. ఈ సమావేశంలో ముందుగా గత ఆర్థిక సంవత్సరం 2023-24 కి సంబంధించిన ఆర్థిక లావాదేవీల సంబంధించిన ఆడిట్ రిపోర్ట్ ను ప్రవేశపెట్టి ఆమోదించారు. ఉద్యోగుల కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికేర్ స్కీమ్ అంశంపై సమీక్ష నిర్వహించారు. గత ఆర్థిక సంవత్సరం నుండి ఇప్పటివరకు మారిన ట్రస్టు సభ్యుల స్థానంలో కొత్త సభ్యులను ఆమోదించి అనంతరం సిపిఆర్ఎంఎస్-ఎన్ఈ ట్రస్ట్కు సంబంధించి అత్యంత కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలను తీసుకోవటం జరిగినది. ఈ సమావేశం లో గుర్తింపు సంఘం ప్రెసిడెంట్ వి.సీతారామయ్య మాట్లాడుతూ సంస్థచే ఆమోదించబడిన ఆసుపత్రులలో వ్యాధి నిర్ధారణ కేంద్రాలలో సిపిఆర్ఎంఎస్ కార్డులను కలిగి వున్న వారికి సకాలంలో వైద్యం అందించాలనికోరారు. పదవీ విరమణ పొందే ఉద్యోగులు వారి పదవీ విరమణ రోజునే సిపిఆర్ఎంఎస్-ఎన్ఈ మెడికల్ కార్డు ను ఇవ్వాలని కోరారు. దీనికిగాను సర్క్యులర్ ను జారీచేయడం జరిగిందని తెలియజేయడం మరియు పునః పరిశీలన జరిగింది. ట్రస్ట్ ల పరీక్షలలో భాగంగా మరియొకసారి సర్క్యులర్ ను తిరిగి జారీచేయడం జరిగింది. అదే విధముగా ఉద్యోగులకు సంబందించి గ్రాట్యుటీ, ఈడిసిపిఎస్ అంశంపై సమీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమములో సింగరేణి డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు, డైరక్టర్(ఈ,ఎం) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(పి,పి) కె.వేంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం (ఏఐటియూసి)ప్రెసిడెంట్ వి.సీతా రామయ్య, గుర్తింపు సంఘం(ఏఐటియూసి) జనరల్ సెక్రటరీ కే.రాజ్ కుమార్, సిఎంఓఏఐ ప్రెసిడెంట్ టి.లక్ష్మీపతి గౌడ్ జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ జిఎం(పర్సనల్) ఐఆర్, పిఎం కవితా నాయుడు, జిఎం(ఫైనాన్స్) ఎం.సుబ్బారావు , సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్, జిఎం(ఈఈ సెల్) ఏజీఎం మురళీధర రావు, హెచ్ఓడి (ఐఈడి) బొజ్జ రవి, కంపనీ సెక్రటరీ సునీతా దేవి, డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణరావు, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, ప్రాజెక్ట్ మేనేజర్ (ఈఆర్పి) హరప్రసాద్, డిజిఎం ఐటి యం. శ్రీనివాసరావు, డివై.సిఎంఓ సునీల, డివై.పిఎం కే.శివ కుమార్, డివై.ఎఫ్ఎం ఈ.రమేశ్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ రామా రావు, అధికారులు, సిపిఆర్ఎంఎస్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ ఛైర్మన్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** నూతనముగా సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్‌గా నియామకమైన వంశీధర్ కుసుంభ శనివారము సింగరేణి ఛైర్మన్,మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరాంని సింగరేణి ప్రధాన కార్యాలయములో మర్యాద పూర్వకముగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా సి అండ్ ఎండీ సింగరేణి సంస్థ లో పదవీ విరమణ పొందే ఉద్యోగులకు, సంబంధించి సిఎంపిఎఫ్, పెన్షన్ క్లెయిమ్స్ ను త్వరితగతిన పూర్తి చేయాలని, కాంట్రాక్టు ఉద్యోగులకు సంబంధించి సిఎంపిఎఫ్ అమలుపరచి వారి క్లెయిమ్స్ ను త్వరితగతిన పూర్తి చేయాలని సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్‌ను కోరారు.